News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 05 | సంచిక :187 | ఖమ్మం | గురువారం, ఆగస్టు 13, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



## ఆ బ్యారేజీల్లో ఎన్డీఎస్ఏ సూచనలు పాటించాలి

**మేడిగడ్డతో పాటు సుందిళ్లలోనూ లోపాలు..**

**ఆ గ్రామాలకు వెంటనే పరిహారం చెల్లించాలి..**

గోదావరి జలాలను గరిష్ఠంగా వినియోగించుకోవాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. ఎల్లంపల్లి, దేవాదుల, సీతారామ ప్రాజెక్టుల నుంచి సాధ్యమైనంత మేర నీటిని ఎత్తిపోయాలని దిశానిర్దేశం చేశారు. బుధవారంణ ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీ బోధి పెవిలియన్‌లో నీటిపారుదల శాఖపై సీఎం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై ముఖ్యమంత్రి మార్గనిర్దేశం వివరాలు 2లో..



వివరాలు 2లో..

### సివిల్ సప్లయిస్ శాఖలో బకాయిల వసూళ్లకు ఒక విధానాన్ని రూపొందించాలి

**మిల్లింగ్ బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగిస్తాం..**

### ఆర్మీ ఉద్యోగాలకు తెలంగాణ యువతను సిద్ధం చేస్తాం..



లెఫ్టినెంట్ జనరల్‌తో సీఎం రేవంత్

2



## సముద్రంలో భారత్‌కు మరో శక్తివంతమైన ఆయుధం

**100 కి.మీ దూరంలోని శత్రువు అంతం .!**

సముద్రంలో భారత నౌకాదళ శక్తిని మరింత పెంచేందుకు అత్యాధునిక మధ్యశ్రేణి సంచార ఆయుధాలను సమకూర్చుకునేందుకు రక్షణ మంత్రిత్వ శాఖ సిద్ధమైంది. దాదాపు 100 కిలోమీటర్ల దూరంలోని శత్రు యుద్ధనౌకలు, రాడార్ కేంద్రాలు, తీర ప్రాంత స్థావరాలను లక్ష్యంగా చేసుకుని దాడి చేయగల ఈ మానవరహిత ఆయుధాలు ఒకేసారి పది వరకు నియంత్రించే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి.సముద్రంలో శత్రు యుద్ధనౌక కనిపించిందా? ఇక భారీ క్షిపణిని ప్రయోగించాల్సిన అవసరం లేకపోవచ్చు. యుద్ధనౌక నుంచే ఒక చిన్న మానవరహిత విమానాన్ని వివరాలు 2లో..

## రెండు బస్తాలైనా ఇప్పించండి సారూ



**యూరియా కోసం సిబ్బంది కాళ్లపై పడ్డ అన్నదాత.!**

దేశానికి అన్నం పెట్టే అన్నదాతకు ఎరువుల కష్టాలు తప్పడం లేదు. పంట చేతికి వచ్చే కీలక సమయంలో యూరియా కోసం రైతులు పడుతున్న అవస్థలు ఆందోళన కలిగిస్తున్నాయి. వివరాలు 2లో..

## మహిళా సంఘాలను ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దడమే మా ప్రభుత్వ లక్ష్యం



మహిళా సంఘాలకు మిల్లింగ్ బాధ్యతలు అప్పగించే సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయంపై మంత్రి సీతక్క హర్షం వ్యక్తం చేశారు. మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసేలా ఈ నిర్ణయం ఉందని కొనియాడారు. మహిళా సంఘాల సాధికారతకు సీఎం నిర్ణయం మరో ముందడుగని ప్రశంసించారు. గురువారం సచివాలయంలో మీడియాతో మంత్రి సీతక్క మాట్లాడారు. మహిళా సంఘాలకు మిల్లింగ్‌లో అవకాశం కల్పించి నందుకు మహిళల తరుపున మంత్రి సీతక్క వివరాలు 2లో..

## అమెరికాలో అగ్నిప్రమాదం



2

- అమెరికాలో జరిగిన అగ్నిప్రమాదంలో తెలంగాణ యువకుడి మృతి
- 15 రోజుల పాటు మృత్యువుతో పోరాడి కన్నుమూసిన భరత్ చందర్ రెడ్డి
- ఉన్నత చదువుల కోసం 2023లో అమెరికా వెళ్లిన యువకుడు
- మృతదేహాన్ని స్వదేశానికి తరలించాలని ప్రభుత్వానికి కుటుంబం విజ్ఞప్తి



## కాంగ్రెస్ హత్య రాజకీయాలు చేస్తోంది

**అసలు సూత్రధారులను బయటకు తేవాలి**

**వెంకటేశం కుటుంబానికి న్యాయం జరిగే వరకు అండగా ఉంటాం సిరిసిల్ల తారక రాముడు**

బాధిత కుటుంబానికి ఇల్లు నిర్మించి ఇస్తాం.. కుమార్తె విద్య, భవిష్యత్ బాధ్యత నాదే రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా నిష్పక్షపాత దర్యాప్తు చేయాలి సిరిసిల్ల పట్టణంలోని బీవై నగర్‌కు చెందిన నేత కార్మికుడు వెంగళ వెంకటేశం కుటుంబాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ బుధవారం పరామర్శించారు. వెంకటేశం వివరాలు 2లో..

## తెలంగాణకు 11.56 లక్షల ఇళ్లు కేటాయించండి



**ఏడాది క్రితమే సర్వే పూర్తి..**
**మంజూరులోనే జాప్యం**
**ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం**
**తెలంగాణ పర్యటనకు రావాల్సిందిగా ఆహ్వానం**

ప్రధానమంత్రి ఆవాస్ యోజన--గ్రామీణ్ కింద తెలంగాణ రాష్ట్రానికి సమగ్ర ప్రాతిపదికన ఒకేసారి 11,56,915 ఇళ్లను కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కేంద్ర వివరాలు 2లో..

## కలకలం.!

### కొండగట్టు అంజన్న హుండీలో దొంగనోట్లు..

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టు అంజన్న ఆలయంలో దొంగనోట్లు కలకలం సృష్టించాయి. స్వామివారి హుండీ లెక్కింపు చేపట్టిన సమయంలో దొంగనోట్ల కట్టలు వివరాలు 2లో..



## షాదీ ముబారక్, కల్యాణలక్ష్మి పథకాలపై తెలంగాణ హైకోర్టు స్టే..

తెలంగాణ రాష్ట్రంలో షాది ముబారక్, కల్యాణలక్ష్మి పథకాలపై హైకోర్టు స్టే విధించింది. ఈ సందర్భంగా హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. విచారణ సందర్భంగా మధ్యంతర ఉత్తర్వులు జస్టిస్ శ్రవణ్ కుమార్ జారీ చేశారు. దీనిపై తదుపరితెలంగాణ వివరాలు 2లో..






## ఆగస్టు 13న ఆ విద్యార్థులకు సన్మానం

ప్రతిభావంతులైన మైనారిటీ విద్యార్థులను ఆగస్టు 13వ తేదీన సన్మానిస్తామని తెలంగాణ మంత్రి అజహరుద్దీన్ పేర్కొన్నారు.

2

# సముద్రంలో భారత్‌కు మరో శక్తివంతమైన ఆయుధం

ఇక భారీ క్షిపణిని ప్రయోగించాల్సిన అవసరం లేకపోవచ్చు. యుద్ధనౌక నుంచే ఒక చిన్న మానవరహిత విమానాన్ని ప్రయోగించి.. దాదాపు 100 కిలోమీటర్ల దూరంలోని శత్రువు టార్గెట్ గుర్తించి, కొంతసేపు దాని చుట్టూ తిరిగి, సరైన సమయంలో నేరుగా ఢీకొట్టే టెక్నాలజీని భారత్ అందిపుచ్చుకోబోతోంది. అవును.. భారత నేవీ అమ్ములపొదిలోకి మరో అత్యాధునిక ఆయుధం చేరబోతోంది. సముద్ర గర్భంలో శత్రు దేశాల ఆటకట్టించేందుకు దేశీయంగా 'మీడియం రేంజ్ లోయిటరింగ్ మ్యూనిషన్' కొనుగోలుకు రక్షణ శాఖ శ్రీకారం చుట్టింది. దీనికి సంబంధించిన రిక్వెస్ట్ ఫర్ ఇన్ఫర్మేషన్ (=ఖీ×) జారీ అయింది.. సింపుల్‌గా చెప్పాలంటే.. ఇది గాల్లోకి వెళ్లిన తర్వాత వెంటనే లక్ష్యాన్ని ఢీకొట్టదు. ముందుగా ఫిక్స్ చేసిన ప్రాంతానికి చేరుకుని.. అక్కడ కొంతసేపు లక్ష్యం కోసం గాలిస్తుంది. సరైన టార్గెట్ కనిపించగానే దానిపై దాడి చేస్తుంది.100 కిలోమీటర్ల దూరం.. లక్ష్యం మాత్రం పక్కా!

ఈ ఆయుధం ప్రధానంగా సముద్రంలోని శత్రు యుద్ధనౌకలు, తీర ప్రాంత సైనిక స్థావరాలు, రాడార్ కేంద్రాలు వంటి కీలక లక్ష్యాలను ఛేదించేందుకు ఉపయోగపడనుంది. దాదాపు 100 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలపై దాడి చేయగల సామర్థ్యం దీనికి ఉంటుంది. అంటే.. శత్రు నౌక మన యుద్ధనౌకకు చాలా దూరంలో ఉన్నా.. దాన్ని చేరుకునే అవకాశం ఉంటుంది.పరిమాణంలో చిన్నదే.. సామర్థ్యంలో మాత్రం పెద్దదే!

ఈ మానవరహిత విమానం గరిష్ఠంగా 2.5 మీటర్ల పొడవు, దాదాపు 3 మీటర్ల రెక్కల వెడల్పు కలిగి ఉంటుంది. యుద్ధనౌకపై ఎక్కువ స్థలం ఆక్రమించకుండా ఉండేలా దీనిని రూపొందిస్తున్నారు. ప్రత్యేక పెట్టెలో ఉంచి, డ్రైవింగ్‌లో సహాయపడే వ్యవస్థ సాయంతో నేరుగా నౌక నుంచే గాల్లోకి పంపవచ్చు. అత్యవసర పరిస్థితుల్లో నౌకకు ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా దీనిని వెంటనే బయటకు తొలగించే ప్రత్యేక వ్యవస్థ కూడా ఉంటుందిపరిమాణంలో చిన్నదే.. సామర్థ్యంలో మాత్రం పెద్దదే!

ఈ మానవరహిత విమానం గరిష్ఠంగా 2.5 మీటర్ల పొడవు, దాదాపు 3 మీటర్ల రెక్కల వెడల్పు కలిగి ఉంటుంది. యుద్ధనౌకపై ఎక్కువ స్థలం ఆక్రమించకుండా ఉండేలా దీనిని రూపొందిస్తున్నారు. ప్రత్యేక పెట్టెలో ఉంచి, డ్రైవింగ్‌లో సహాయపడే వ్యవస్థ సాయంతో నేరుగా నౌక నుంచే గాల్లోకి పంపవచ్చు. అత్యవసర పరిస్థితుల్లో నౌకకు ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా దీనిని వెంటనే బయటకు తొలగించే ప్రత్యేక వ్యవస్థ కూడా ఉంటుందిసముద్రంలో వాతావరణ పరిస్థితులు ఎప్పుడు ఎలా మారతాయో చెప్పలేం. భారీ గాలులు, అధిక తేమ, తీవ్ర ఉష్ణోగ్రతలు.. అన్నింటినీ తట్టుకునేలా దీనిని రూపొందిస్తున్నారు. మైనస్ 20 డిగ్రీల నుంచి 60 డిగ్రీల సెల్సియస్ వరకు ఉష్ణోగ్రతల్లో, దాదాపు 95 శాతం తేమలో, అలాగే గంటకు 90 కిలోమీటర్లకు పైగా వేగంతో వీచే గాలుల్లోనూ నౌక డెక్ నుంచి ప్రయోగించగలిగేలా దీని రూపకల్పన చేస్తున్నారు. అంటే సముద్రంలో వాతావరణం అనుకూలంగా లేకపోయినా.. అవసరమైన సమయంలో దాడి చేసే సామర్థ్యం ఉండనుంది.

**పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానానికి పెద్దపీట**

ఈ ప్రాజెక్టును రక్షణ మంత్రిత్వ శాఖ భారతీయ రూపకల్పన, అభివృద్ధి, తయారీకి ప్రాధాన్యమిచ్చే కొనుగోలు విధానం కింద చేపడుతోంది. దీని రూపకల్పన భారత్‌లోనే జరగాలి. అలాగే కనీసం 50 నుంచి 60 శాతం వరకు స్వదేశీ పరికరాలను ఉపయోగించాలి. వీటి వినియోగ కాలం కనీసం 10 సంవత్సరాలు ఉండేలా చూస్తున్నారు.

తయారీ సంస్థ కేవలం మానవరహిత విమానాలను అందిస్తే సరిపోదు. వాటితో పాటు ప్రయోగించే పరికరాలు, నియంత్రణ కేంద్రాలు, సమాచార ప్రసార పరికరాలు, శిక్షణ కోసం అనుకరణ వ్యవస్థలు.. అన్నింటినీ అందించాలి. అంతేకాదు.. వాటి నిర్వహణ, మరమ్మతుల కోసం భారత్‌లోనే సౌకర్యాలను ఏర్పాటు చేయాలి.

**భారీ క్షిపణికి చిన్న ఆయుధం ప్రత్యామ్నాయమా?**

ఇదే ఈ సాంకేతికతలో అసలు స్పెషాలిటీ. ప్రతి లక్ష్యం కోసం భారీ, ఖరీదైన క్షిపణిని ప్రయోగించాల్సిన అవసరం లేకుండా.. తక్కువ ఖర్చుతో పనిచేసే ఈ తరహా ఆయుధాలతో శత్రు యుద్ధనౌకలు, రాడార్ కేంద్రాలు, తీర ప్రాంత స్థావరాలపై దాడి చేసే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా హిందూ మహాసముద్ర ప్రాంతంలో ఇతర దేశాల నౌకాదళాల కార్యకలాపాలు పెరుగుతున్న నేపథ్యంలో.. భారత నౌకాదళం తన దాడి సామర్థ్యాలను మరింత పెంచుకునే దిశగా అడుగులు వేస్తోంది.సైజ్ చిన్నది.. ఇంపాక్ట్ పెద్దది దాదాపు 100 కిలోమీటర్ల దూరంలోని శత్రు లక్ష్యాన్ని వెతికి పట్టుకుని దాడి చేయగల ఈ మానవరహిత ఆయుధాలు భారత నౌకాదళంలో చేరితే.. సముద్ర యుద్ధంలో భారత శక్తిని మరింత పెంచే అవకాశం ఉంది.

# ఆ బ్యారేజీల్లో ఎన్డీఎస్ఏ సూచనలు పాటించాలి

ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై ముఖ్యమంత్రి మార్గనిర్దేశం చేశారు. మేడిగడ్డతో పాటు సుందిళ్లలోనూ లోపాలు.. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో ఎన్డీఎస్ఏ సూచనలు పాటించాలని సీఎం ఆదేశించారు. మేడిగడ్డతో పాటు సుందిళ్లలోనూ లోపాలు ఉన్నట్లు గుర్తించామని వెల్లడించారు. దేవాదుల నుంచి 9 పంపులతో ఎత్తిపోతల చేపట్టామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. దేవాదుల, సీతారామ ప్రాజెక్టుల్లో చిన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఎం ఆదేశించారు. ప్రాజెక్టుల కింద పెండింగ్‌లో ఉన్న పరిహారం, పునరావాస చెల్లింపులు వేగవంతం చేయాలని సూచించారు. ఆ గ్రామాలకు వెంటనే పరిహారం చెల్లించాలి.. ముంపు గ్రామాలపై అధికారులు క్షేత్రస్థాయి వాస్తవ నివేదిక ఇవ్వాలని నిర్దేశించారు. తక్షణ ప్రభావం పడే గ్రామాలకు వెంటనే పరిహారం చెల్లించాలని ఆదేశించారు. ఈ పరిహారం పూర్తయితే బస్వాపూర్, గౌరవెల్లి ప్రాజెక్టుల్లో నీరు నింపే అవకాశం ఉందని వివరించారు. గట్టు, గూడెందొడ్డి ఎత్తిపోతల సామర్థ్యం పెంపుపై సమగ్ర అధ్యయనం చేస్తున్నామని తెలిపారు. గూడెందొడ్డి పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టుకు కన్సల్టెంట్‌ను నియమిస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# రెండు బస్తాలైనా ఇప్పించండి సారూ

దేశానికి అన్నం పెట్టే అన్నదాతకు ఎరువుల కష్టాలు తప్పడం లేదు. పంట చేతికి వచ్చే కీలక సమయంలో యూరియా కోసం రైతులు పడుతున్న అవస్థలు ఆందోళన కలిగిస్తున్నాయి. మెదక్ జిల్లా కొల్చారం మండలం రంగంపేట పీఏసీఎస్ కేంద్రం వద్ద చోటుచేసుకున్న ఓ ఘటన రైతుల దుస్థితికి అద్దం పడుతోంది. యూరియా బస్తాలు దొరకక తీవ్ర ఆవేదనకు గురైన ఓ రైతు.. కనీసం రెండు బస్తాలైనా ఇప్పించాలంటూ సొసైటీ సిబ్బంది కాళ్లపై పడి వేడుకున్నాడుదేశానికి అన్నం పెట్టే అన్నదాతకు ఎరువుల కష్టాలు తప్పడం లేదు. పంట చేతికి వచ్చే కీలక సమయంలో యూరియా కోసం రైతులు పడుతున్న అవస్థలు ఆందోళన కలిగిస్తున్నాయి. మెదక్ జిల్లా కొల్చారం మండలం రంగంపేట పీఏసీఎస్ కేంద్రం వద్ద చోటుచేసుకున్న ఓ ఘటన రైతుల దుస్థితికి అద్దం పడుతోంది. యూరియా బస్తాలు దొరకక తీవ్ర ఆవేదనకు గురైన ఓ రైతు.. కనీసం రెండు బస్తాలైనా ఇప్పించాలంటూ సొసైటీ సిబ్బంది కాళ్లపై పడి వేడుకున్నాడువానాకాలం పంటల సాగు చివరి దశకు చేరుకున్నప్పటికీ రైతులకు ఎరువుల కోసం ఎదురుచూపులు తప్పడం లేదు. పంటకు కీలక సమయంలో యూరియా అందకపోతే దిగుబడిపై ప్రభావం పడుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. రంగంపేట పీఏసీఎస్ కేంద్రం వద్ద యూరియా కోసం రోజుల తరబడి రైతులు తిరుగుతున్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త యాప్ ద్వారా ఎరువులు బుక్ చేసుకోవాల్సి రావడం చిన్నకారు, నిరక్షరాస్య రైతులకు ఇబ్బందిగా మారిందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యాప్‌లో బుకింగ్ ఎలా చేసుకోవాలో తెలియక నేరుగా సొసైటీ కేంద్రాలకు వస్తున్న రైతులకు.. అక్కడ స్టాక్ లేదనే సమాధానం ఎదురవుతోంది.ఈ క్రమంలోనే తన పొలానికి అవసరమైన యూరియా కోసం వచ్చిన ఓ రైతు.. తనకు ఎక్కువ బస్తాలు అవసరం లేదని, కేవలం రెండు బస్తాలైనా ఇప్పించాలని సిబ్బందిని వేడుకున్నాడు. ఎంత ప్రాధేయపడినా ఫలితం లేకపోవడంతో తీవ్ర భావోద్వేగానికి గురై సిబ్బంది కాళ్లపై పడి సాష్టాంగ నమస్కారం చేశాడు. అయినప్పటికీ యూరియా లభించకపోవడంతో నిరాశగా వెనుదిరిగాడు.రైతు కన్నీరు పెట్టుకున్న ఈ దృశ్యం అక్కడున్న వారిని కలచివేసింది. సాంకేతికతను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు.. క్షేత్రస్థాయిలో రైతులకు సులభంగా ఎరువులు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నదాతలు కోరుతున్నారు. యూరియా కొరతను వెంటనే పరిష్కరించి పంట కీలక దశలో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నారు.

# సివిల్ సప్లయిస్ శాఖలో బకాయిల వసూళ్లకు ఒక విధానాన్ని రూపొందించాలి

కేబినెట్ సబ్‌కమిటీలో దీనిపైన చర్చించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. బకాయిల వసూళ్లే ప్రధాన లక్ష్యంగా చర్యలు ఉండాలని మార్గనిర్దేశం చేశారు. మిల్లర్ల బ్లాక్ మెయిల్‌ను సహించనని హెచ్చరించారు. బుధవారం ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీ బోధి పెవిలియన్‌లో సివిల్ సప్లయిస్ శాఖపై ముఖ్యమంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ చైర్మన్ స్టీఫెన్ రవీంద్ర, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. ఉద్దేశ పూర్వకంగా డిఫాల్ట్ అయి బకాయిలు చెల్లించని రైస్ మిల్లులను స్వాధీనం చేసుకొని మహిళా సంఘాలకు అప్పగించే అవకాశాన్ని పరిశీలించాలని ముఖ్యమంత్రి సూచించారు.

**మిల్లింగ్ బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగిస్తాం..**

మార్కెట్‌లో ఉన్న గోదాములను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్దేశించారు. అవసరమైతే మిల్లింగ్ బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగిస్తామని స్పష్టం చేశారు. ఐదు నియోజకవర్గాల్లో మహిళా సంఘాలకు 50 నుంచి 100 ఎకరాల్లో గోదాంల నిర్మాణం కోసం పైలట్ ప్రాజెక్ట్ చేపట్టాలని ఆదేశించారు. ధాన్యం ఎక్కువ దిగుబడి అయ్యే ప్రాంతాలను పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేయాలని సూచించారు. గోదాంల నిర్మాణంలో గ్రామీణ ఉపాధి హామీ పథకంలో నిధులను వినియోగించుకోవాలని మార్గనిర్దేశం చేశారు. ప్రతి జిల్లాకు ఓ నోడల్ అధికారిని నియమించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

## అమెరికాలో అగ్నిప్రమాదం..

ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లిన తెలంగాణ యువకుడు అగ్నిప్రమాదంలో తీవ్రంగా గాయపడి, 15 రోజుల పాటు మృత్యువుతో పోరాడి కన్నుమూశాడు. ఈ విషాద ఘటన అమెరికాలోని ఫ్లోరిడాలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. హనుమకొండ జిల్లా, హసన్‌పర్తి మండలం, గుంటూరుపల్లి గ్రామానికి చెందిన భరత్ చందర్ రెడ్డి (29) ఉన్నత విద్య కోసం 2023లో అమెరికా వెళ్లాడు. ఈ క్రమంలో గత నెల 25న ఫ్లోరిడాలో జరిగిన అగ్నిప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే అతడిని స్థానిక ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అక్కడ గత 15 రోజులుగా చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచాడు. యువకుడి మరణవార్త తెలియగానే గుంటూరుపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. తమ కుమారుడు ఇక లేడనే వార్త విని భరత్ తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. భరత్ మృతదేహాన్ని వీలైనంత త్వరగా స్వదేశానికి తీసుకువచ్చేందుకు ఏర్పాట్లు చేయాలని కుటుంబ సభ్యులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఉన్నత భవిష్యత్తు కోసం ఎన్నో ఆశలతో విదేశాలకు వెళ్లిన తమ బిడ్డ విగతజీవిగా మారడంతో ఆ కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది.

## ఆగస్టు 13న ఆ విద్యార్థులకు సన్మానం

సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా విద్యార్థుల సన్మాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థుల సన్మాన కార్యక్రమం ఏర్పాట్లపై మంత్రి అజహరుద్దీన్ బుధవారం సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రూప్-1, గ్రూప్-2లో ప్రతిభ చూపిన మైనారిటీ విద్యార్థులను సన్మానిస్తామని చెప్పుకొచ్చారు. జూ్రాజజుంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానిస్తామని మంత్రి వెల్లడించారు. ూూజ, ఇంటర్‌లో అత్యుత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను సత్కరిస్తామని వివరించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు, కుటుంబ సభ్యులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. భద్రత, ట్రాఫిక్, పారిశుద్ధ్యం, వైద్య సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించామని వెల్లడించారు. అగ్నిమాపక భద్రత, పౌర సదుపాయాలు, లాజిస్టిక్స్ ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించామని తెలిపారు. వివిధ శాఖల మధ్య సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి ఆదేశించారు. మైనారిటీ విద్యార్థుల విద్యా ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడమే తమ లక్ష్యమని ఉద్ఘాటించారు. విద్యార్థుల విజయాలు మరింత మంది యువతకు స్ఫూర్తిగా నిలవాలని మంత్రి అజహరుద్దీన్ పేర్కొన్నారు.

## కొండగట్టు అంజన్న హుండీలో దొంగనోట్లు..

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టు అంజన్న ఆలయంలో దొంగనోట్లు కలకలం సృష్టించాయి. స్వామివారి హుండీ లెక్కింపు చేపట్టిన సమయంలో దొంగనోట్ల కట్టలు బయటపడటంతో ఆలయ అధికారులు, భక్తులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో నిర్వహించిన సాధారణ హుండీ కానుకల లెక్కింపు కార్యక్రమంలో భాగంగా సిబ్బంది నోట్లను వేరు చేస్తుండగా, రూ. 500 విలువైన నకిలీ నోట్ల కట్టలు లభ్యమయ్యాయి. సాధారణ నోట్ల మాదిరిగానే కనిపించేలా ముద్రించిన ఈ నకిలీ నోట్లను అజ్ఞాత వ్యక్తులు హుండీలో వేసినట్లు తెలుస్తోంది. ఆరా తీస్తున్న ఆలయ అధికారులు: హుండీలో దొంగనోట్లు రావడంపై ఆలయ అధికారులు తీవ్రంగా స్పందించారు. ఈ ఘటనపై వెంటనే స్పందించిన ఆలయ ఈవో మరియు సిబ్బంది సమగ్ర విచారణ చేపట్టారు. ఈ దొంగనోట్లను హుండీలో ఎవరు, ఎప్పుడు వేశారనే దానిపై ఆలయంలోని సిసిటివి (జజుు) ఫుటేజీలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఆలయ హుండీకి భక్తుల రూపంలో వచ్చి నకిలీ నోట్లను వదిలివెళ్లిన ముఠాపై పోలీసులు కూడా దృష్టి సారించే అవకాశముంది. పుణ్యక్షేత్రాల్లో ఇలాంటి అక్రమాలకు పాల్పడటంపై స్థానిక భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## షాదీ ముబారక్, కల్యాణలక్ష్మి పథకాలపై తెలంగాణ హైకోర్టు స్టే..

తెలంగాణ రాష్ట్రంలో షాది ముబారక్, కల్యాణలక్ష్మి పథకాలపై హైకోర్టు స్టే విధించింది. ఈ సందర్భంగా హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. విచారణ సందర్భంగా మధ్యంతర ఉత్తర్వులు జస్టిస్ శ్రవణ్ కుమార్ జారీ చేశారు. దీనిపై తదుపరితెలంగాణ రాష్ట్రంలో షాది ముబారక్, కల్యాణలక్ష్మి పథకాలపై హైకోర్టు స్టే విధించింది. ఈ సందర్భంగా హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. విచారణ సందర్భంగా మధ్యంతర ఉత్తర్వులు జస్టిస్ శ్రవణ్ కుమార్ జారీ చేశారు. దీనిపై తదుపరి విచారణ వరకు ఎలాంటి చెల్లింపులు ఈ పథకాల కింద చేయవద్దంటూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసిందిమళ్లీ విచారణను సెప్టెంబర్ 9కి వాయిదా వేసింది హైకోర్టు. ఉచిత పథకాల అమలుపై న్యాయవాది విజయ గోపాల్ వేసిన పిటిషన్ హై కోర్టు లో పిటిషన్ వేయడంతో ఈ విచారణ నిర్వహించింది హైకోర్టు. అయితే న్యాయవాది విజయ్ గోపాల్ ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై గతంలో హైకోర్టు విచారణ చేపట్టింది. చట్టసభల్లో తీర్మానం చేయకుండా అందుబాటులోకి తెచ్చిన పథకాలు చెల్లవని విజయ్ గోపాల్ కోర్టులో వాదించారు. గత విచారణ సందర్భంగా కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేయగా, నాలుగు వారాలైనా ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయలేదని విజయ్ గోపాల్ కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో స్టే విధించిన ఉన్నత న్యాయస్థానం.. తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది.

## ఆర్మీ ఉద్యోగాలకు తెలంగాణ యువతను సిద్ధం చేస్తాం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని భారత ఆర్మీ సదరన్ కమాండ్ జనరల్ ఆఫీసర్ కమాండింగ్-ఇన్-చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ సి.రాజేష్ పుష్కర్ మర్యాదపూర్వకంగా కలిశారు. భారత ఆర్మీ చేపట్టే వివిధ నియామకాల్లో తెలంగాణ యువతను ప్రోత్సహించే విధంగా కలిసి పనిచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా సీఎం తెలియజేశారు. ఆర్మీ నియామకాల్లో స్థానిక యువతకు భారీ అవకాశాలు కల్పించే లక్ష్యంతో ఆసక్తి చూపుతున్న, అనువైన జిల్లా కేంద్రాల్లో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. దీనిపై లెఫ్టినెంట్ జనరల్ రాజేష్ పుష్కర్ సానుకూలంగా స్పందించారు. దేశ వ్యాప్తంగా నిర్వహించే వివిధ ఆర్మీ రిక్రూట్మెంట్‌లకు ముందు ఆయా తెలంగాణ జిల్లా కేంద్రాల్లో యువతకు శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు సుముఖత వ్యక్తం చేశారు. అలాగే, విపత్తు నిర్వహణలో ఆర్మీ పాత్రపైనా సీఎం చర్చించారు. రాష్ట్రంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో రెస్క్యూ ఆపరేషన్లు, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, పునరావాస చర్యల్లో ఆర్మీ యంత్రాంగం మరింత క్రియాశీలకంగా వ్యవహరించాలని కోరారు. తెలంగాణలో విపత్తు పరిస్థితుల్లో ప్రత్యేకంగా చొరవ తీసుకోవాలని స్థానిక ఆర్మీ అధికారులను ఆదేశిస్తామని లెఫ్టినెంట్ జనరల్ రాజేష్ పుష్కర్ తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న మూసీ నది ప్రక్షాళన ప్రాజెక్టును లెఫ్టినెంట్ జనరల్ రాజేష్ పుష్కర్ కొనియాడారు. హైదరాబాద్ నగరాన్ని రక్షించడానికి, కాలుష్యాన్ని తగ్గించడానికి, చారిత్రక వైభవాన్ని తిరిగి తెచ్చేందుకు మూసీ నది పునరుజ్జీవనం అవసరమని పేర్కొన్నారు. ఈ భేటీలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మేజర్ జనరల్ శ్రీనివాస్ రావు, ఇతర ఆర్మీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాలను ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దడమే మా ప్రభుత్వ లక్ష్యం

మహిళా సంఘాలకు మిల్లింగ్‌లో అవకాశం కల్పించినందుకు మహిళల తరుపున మంత్రి సీతక్క కృతజ్ఞతలు తెలిపారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో ధాన్యం నిల్వ కేంద్రాల ఏర్పాటుతో మహిళలకు ఉపాధి, ఆదాయ అవకాశాలు పెరుగుతాయని వెల్లడించారు. మిల్లింగ్, ధాన్యం నిల్వ రంగాల్లో మహిళా సంఘాలకు కొత్త అవకాశాలు లభిస్తాయని చెప్పుకొచ్చారు. మహిళా సంఘాలను ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఉద్ఘాటించారు. సీఎం నిర్ణయంతో గ్రామీణ మహిళలకు ఉపాధి, ఆదాయ అవకాశాలు మరింత పెరుగుతాయిఅమెరికాలో అగ్నిప్రమాదం.. చికిత్స పొందుతూ తెలంగాణ యువకుడి మృతి అమెరికాలో జరిగిన అగ్నిప్రమాదంలో తెలంగాణ యువకుడి మృతి 15 రోజుల పాటు మృత్యువుతో పోరాడి కన్నుమూసిన భరత్ చందర్ రెడ్డి ఉన్నత చదువుల కోసం 2023లో అమెరికా వెళ్లిన యువకుడు మృతదేహాన్ని స్వదేశానికి తరలించాలని ప్రభుత్వానికి కుటుంబం విజ్ఞప్తిఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లిన తెలంగాణ యువకుడు అగ్నిప్రమాదంలో తీవ్రంగా గాయపడి, 15 రోజుల పాటు మృత్యువుతో పోరాడి కన్నుమూశాడు. ఈ విషాద ఘటన అమెరికాలోని ఫ్లోరిడాలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. హనుమకొండ జిల్లా, హసన్‌పర్తి మండలం, గుంటూరుపల్లి గ్రామానికి చెందిన భరత్ చందర్ రెడ్డి (29) ఉన్నత విద్య కోసం 2023లో అమెరికా వెళ్లాడు. ఈ క్రమంలో గత నెల 25న ఫ్లోరిడాలో జరిగిన అగ్నిప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే అతడిని స్థానిక ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అక్కడ గత 15 రోజులుగా చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచాడు. యువకుడి మరణవార్త తెలియగానే గుంటూరుపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. తమ కుమారుడు ఇక లేడనే వార్త విని భరత్ తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. భరత్ మృతదేహాన్ని వీలైనంత త్వరగా స్వదేశానికి తీసుకువచ్చేందుకు ఏర్పాట్లు చేయాలని కుటుంబ సభ్యులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఉన్నత భవిష్యత్తు కోసం ఎన్నో ఆశలతో విదేశాలకు వెళ్లిన తమ బిడ్డ విగతజీవిగా మారడంతో ఆ కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది.

ని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# తాసిల్దార్ కు వినతి పత్రం



**బజార్ హత్నూర్ సీకే న్యూసు....**తహల్దార్ శ్యామ్ సుందర్ గారికి వినతి పత్రం సమర్పించిన బి ఆర్.ఎస్ మండల నాయకులు ఈ కార్యక్రమం ఉద్దేశించి బి ఆర్ ఎస్ నాయకులు డుబ్బుల చంద్రశేఖర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కొత్త పింఛన్ విధానంలో లోపాలను ఎత్తిచూపుతు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో 2000 ఉన్న పింఛన్లు 4000 కి పెంచుతామని హామీ ఇచ్చి తుంగలకు తొక్కింది అలాగే ప్రతి ఒక్క కుటుంబానికి 2500 రూపాయల పింఛన్ ఇస్తా అని మోసం చేసి ఈరోజు వృద్ధులను అలాగే బీడీ కార్మికులను పింఛన్ రాకుండా వారికి అన్యాయం చేస్తుంది అని పేర్కొన్నారు ఇకనైనా ప్రభుత్వం మేల్కొని ఏదైతే హామీ ఇచ్చిందో వృద్ధులకు బీడీ కార్మికులకు వెంటనే పింఛన్ మంజూరు చేయవలసిందిగా బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలోడిమాండ్ చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పరచ సాయన్న, చెట్ల వినీల్, కర్వల గంగన్న, కూనింటి ప్రభాకర్, కాల్వ సుకుమార్, గిద్ది చంద్రశేఖర్, ముడుగుల సురేష్, గొర్ల శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు

## మహంకాళి అమ్మవారి ఆలయాన్ని దర్శించుకున్న గౌరవ బోత్ ఎమ్మెల్యే శ్రీ అనిల్ జాదవ్ దంపతులు..!!



**అదిలాబాద్ సి.కె న్యూస్ ప్రెస్** చంద్రాపూర్, మహారాష్ట్ర: మహారాష్ట్రలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన చంద్రాపూర్ శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయాన్ని బోత్ ఎమ్మెల్యే శ్రీ అనిల్ జాదవ్ దంపతులు ఈ రోజు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి ఆశీస్సులు పొందారు.

చంద్రాపూర్ మహంకాళి ఆలయం గోండ్ రాజుల కాలం నాటి ప్రాచీన ఆలయంగా ప్రసిద్ధి చెందింది. ఈ ఆలయ చరిత్ర చంద్రాపూర్ గోండ్ రాజవంశంతో ముడిపడి ఉంది. మహారాష్ట్ర ప్రభుత్వ గెజిటియర్ ప్రకారం, ఆలయాన్ని రాణి హీరాయ్ పునర్నిర్మించినట్లు చారిత్రక ఆధారాలు ఉన్నాయి.

శతాబ్దాల చరిత్రను, గోండ్ రాజుల వారసత్వాన్ని తనలో నిక్షిప్తం చేసుకున్న ఈ మహంకాళి ఆలయం నేటికీ మహారాష్ట్రతో పాటు తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ తదితర ప్రాంతాల భక్తులకు ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా కొనసాగుతోంది.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ దంపతులు ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, నియోజకవర్గం అభివృద్ధి మరింత వేగంగా సాగాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.!!

## రైతుల ఆందోళన

## రైతుల అభ్యంతరాలను పట్టించుకోకుండా క్రషర్‌కు అనుమతి.






**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 12.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలో ఉన్న పైల్వాన్ పురం గ్రామంలో వలిగొండ మండలంలోని పహిల్వాన్‌పూర్ గ్రామంలో పంట పొలాల మధ్య క్రషర్ మిషన్ ఏర్పాటుకు గ్రామపంచాయతీ పాలకవర్గం అనుమతి ఇవ్వడంపై రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మీడియా ద్వారా గ్రామ ప్రజలు మాట్లాడుతూ తమ అభ్యంతరాలను పట్టించుకోకుండా క్రషర్‌కు అనుమతి ఎలా ఇస్తారని ప్రశ్నిస్తూ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద రైతులు ఆందోళన చేపట్టారు.

గ్రామంలో ఇప్పటికే మూడుసార్లు సభలు నిర్వహించి క్రషర్ మిషన్ వద్దని గ్రామ ప్రజలు, రైతులు స్పష్టంగా అభ్యంతరం తెలిపినప్పటికీ, తమ అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా గ్రామపంచాయతీ పాలకవర్గం అనుమతి ఇవ్వడం ఏమిటని రైతులు నిలదీశారు. క్రషర్ మిషన్ కారణంగా వెలువడే దుమ్ము, ధూళితో పంటలు దెబ్బతినడంతో పాటు వ్యవసాయ భూములు నాశనమయ్యే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పశువుల ఆరోగ్యంపై కూడా ప్రభావం పడుతుందని, పంట పొలాలే తమ జీవనాధారమని తెలిపారు.

మా పంట పొలాలను నాశనం చేసే క్రషర్ మిషన్ మాకు వద్దు. రైతుల అభ్యంతరాలను పట్టించుకోకుండా అనుమతి ఇవ్వడం సరికాదు అని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి క్రషర్ అనుమతులను పరిశీలించి రైతుల ప్రయోజనాలను కాపాడాలని వారు కోరారు. ఈ ఆందోళన కార్యక్రమంలో ఎలిమినేటి జంగారెడ్డి, శ్రీశైలం రెడ్డి, సత్తిరెడ్డి సునీత, మల్లారెడ్డి కలమ్మ, వెంకట్ రెడ్డి విమల, మోహన్ రెడ్డి పద్మ, శ్రీనివాస్ రెడ్డి, అంజమ్మ, బుచ్చిరెడ్డి లక్ష్మి, దుబ్బ రమేష్, బాల నర్సమ్మ, పల్లపు అంజమ్మ, శీను కనకమ్మ, సత్తిరెడ్డి వెంకట్రెడ్డి, జంగారెడ్డి, మిటకానికి కిరణ్ రెడ్డి, దుర్గమ్మ, సరిత, శారద, వట్టిపల్లి స్వామి, పైల మోహన్ రెడ్డి, పైల మల్లమ్మ, పల్లపురి రాములు, యాదయ్య, జలంధర్ రెడ్డి, వెంకట్ రెడ్డి అండమ్మ, లక్ష్మమ్మ, వనగంటి నరేష్, బండారి లక్ష్మమ్మ, ఏనుగు లింగారెడ్డి, మద్ది పుట్టారెడ్డి, భారతమ్మ, శ్యామల రమేష్, శైలజ, సుజాత, పల్లపు నరసింహ, పద్మ, మంగమ్మ తదితర రైతులు పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర బైక్ దొంగతనాల ముఠా గుట్టురట్టు

- వరుస బైక్ దొంగతనాలకు చెక్ పెట్టిన జిల్లా పోలీసులు.
- 5 గురు దొంగలు, 3 గురు దొంగ బండ్లు కొనుగోలు చేసిన వ్యక్తులు అరెస్ట్.
- 5 గురు దొంగలు, 23 మంది ద్విచక్ర వాహనాలు కొనుగోలు చేసిన వారిపై కేసులు నమోదు.
- నిందితుల నుంచి 44 ద్విచక్ర వాహనాలు స్వాధీనం.
- ఇచ్చోడ, ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్‌తో పాటు మహారాష్ట్ర పరిసర ప్రాంతాల్లో బైక్‌ల చోరీ.
- దొంగిలించిన వాహనాల నంబర్ ప్లేట్లు మార్చి విక్రయం.
- వివరాలను వెల్లడించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఐపిఎస్




**ఆదిలాబాద్ జిల్లా, సీకే న్యూస్ ప్రతినిధి**

అరెస్టు కాబడిన దొంగల వివరాలు

1. మారంపెల్లి అనిల్ (21), వా/శీ సంజీవ్, చించోళి గ్రామం, ఇచ్చోడ మండలం.
2. షేక్ షబ్బీర్ (39), వా/శీ మహమ్మద్, చించోళి గ్రామం.
3. షేక్ ముస్తాషాహిద్ (36), వా/శీ షేక్ కరీం, కేశవపట్నం.
4. మహమ్మద్ జాకీర్ (55), వా/శీ మహమ్మద్ అనీఫ్, సిరికొండ గ్రామం, మండలం.
5. మహమ్మద్ షఫీ (37), వా/శీ అజీజ్, సిరికొండ గ్రామం.

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా, మహారాష్ట్ర పరిసర ప్రాంతాల్లో వరుస బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర ముఠాను అరెస్టు చేసి వారి ఆటలను కట్టడి చేసినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. బుధవారం స్థానిక పోలీస్ హెడ్‌క్వార్టర్స్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేసు వివరాలను వెల్లడించారు.

ఇచ్చోడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరుగుతున్న ద్విచక్ర వాహనాల దొంగతనాలపై ప్రత్యేక దృష్టి సారించిన పోలీసులు, సిసిటీవీ కెమెరాలు, సాంకేతిక ఆధారాలు, విశ్వసనీయ సమాచారం ఆధారంగా దర్యాప్తు చేపట్టారు.

వివరాలలో

06.08.2026న సాయంత్రం 5 గంటల ప్రాంతంలో శుభాష్ నగర్ కాలనీ, ఇచ్చోడకు చెందిన ధరాడే బాలాజీ, వా/శీ విట్టల్ రావు ఇచ్చోడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. 05.08.2026 రాత్రి తన ఇంటి ఆవరణలో పార్క్ చేసిన తన మోటార్ సైకిల్ గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై ఇచ్చోడ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

దర్యాప్తులో భాగంగా ఇచ్చోడ ఎస్‌హెచ్‌ఓ తన సిబ్బందితో కలిసి సాంకేతిక ఆధారాల ద్వారా నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో నిందితులు గత కొంతకాలంగా మరికొందరితో కలిసి ముఠాగా ఏర్పడి అక్రమంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో ఇచ్చోడ, ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్ జిల్లాలతో పాటు మహారాష్ట్ర పరిసర ప్రాంతాల్లో సుమారు 44 ద్విచక్ర వాహనాలను దొంగిలించినట్లు వెల్లడించారు.

దొంగిలించిన వాహనాల నంబర్ ప్లేట్లను మార్చి, ఇతరులకు విక్రయించి లాభం పొందినట్లు విచారణలో వెలుగులోకి వచ్చింది. నిందితుల సమాచారం మేరకు పోలీసులు 44 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.

దొంగిలించిన వాహనాలను కొనుగోలు చేసిన గుండాల కేశవపట్నం గ్రామాలకు చెందిన నిందితుల వివరాలు

1. ముజాహిద్, వా/శీ కరీమ్ -- కేశవపట్నం.(అరెస్టు)
2. ఇక్బాల్, వా/శీ పీర్ మహమ్మద్ -- గుండాల. (అరెస్టు)
3. కరీం, వా/శీ మహమ్మద్, కేశవపట్నం (అరెస్టు)

వీరిలో 3 మంది దొంగిలించిన వాహనాలను కొనుగోలు చేసినందుకు అరెస్టు చేయగా, మిగిలిన వారిపై కేసులు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఇంకా సుమారు 20 మంది వాహనాలను కొనుగోలు చేసిన వారి వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు.

స్వాధీనం చేసుకున్న వాహనాల అసలు యజమానులను గుర్తించే ప్రక్రియ కొనసాగుతోంది అని, గతంలో జరిగిన ఇతర ద్విచక్ర వాహనాల దొంగతనాలపై కూడా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

వాహన యజమానులు తమ ద్విచక్ర వాహనాలను సురక్షిత ప్రదేశాల్లో పార్క్ చేసి తప్పనిసరిగా తాళాలు వేయాలని, వీలైనంత వరకు సీసీటీవీ కెమెరాలు ఉన్న ప్రదేశాల్లోనే వాహనాలను పార్క్ చేయాలని ఎస్పీ సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

ఇచ్చోడ పోలీసులు సాంకేతిక ఆధారాలతో చాకచక్యంగా దర్యాప్తు చేసి అంతర్రాష్ట్ర బైక్ దొంగతనాల ముఠాను పట్టుకుని 44 ద్విచక్ర వాహనాలను రికవరీ చేయడం అభినందనీయమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఏఎస్పీ రుత్విక్ సాయి కొట్టే ఐపీఎస్, ఇచ్చోడ ఎస్‌హెచ్‌ఓ కె. నరేష్ కుమార్, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఎరువుల కొరత రాకుండా పకడ్బందీ చర్యలు:

- జిల్లా కలెక్టర్ రాజర్షి షా
- బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక



**అదిలాబాద్ జిల్లా సి.కే న్యూస్ ప్రతినిది** జిల్లాలో రైతులకు ఎరువుల కొరత తలెత్తకుండా పకడ్బందీ చర్యలు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. వర్షాకాల సాగు నేపథ్యంలో బుధవారం గుడిహత్నూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని యూరియా గోదామును, యూరియా బుకింగ్ ప్రక్రియను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా గోదాములో అందుబాటులో ఉన్న యూరియా నిల్వలు, స్టాక్ రిజిస్టర్లు, పంపిణీ వివరాలను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. అనంతరం ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూరియా బుకింగ్ యాప్ ద్వారా రైతుల నమోదులు, బుకింగ్ విధానం, పంపిణీ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. బుకింగ్ ప్రక్రియలో రైతులకు ఎలాంటి సాంకేతిక ఇబ్బందులు తలెత్తకుండా వెంటనే పరిష్కరించాలని, యాప్ సమర్థవంతంగా పనిచేసేలా నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.

జిల్లా వ్యాప్తంగా రైతుల అవసరాలకు అనుగుణంగా సరిపడా ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న డిజిటల్ బుకింగ్ విధానం ద్వారా ఎరువుల పంపిణీ పూర్తిస్థాయి పారదర్శకతతో జరుగుతోందని, దీంతో బ్లాక్ మార్కెటింగ్, అక్రమ నిల్వలు, అక్రమ విక్రయాలకు పూర్తిగా అడ్డుకట్ట పడుతుందని పేర్కొన్నారు.

ఎరువులను నిర్ణీత గరిష్ఠ చిల్లర ధర (ఎంఆర్‌పీ)కే విక్రయించాలని, అధిక ధరలకు విక్రయించడం, అక్రమంగా నిల్వ చేయడం లేదా పక్కదారి పట్టించడం వంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.

రైతులు తమకు అవసరమైన మేరకే ఎరువులను కొనుగోలు చేయాలని, ఒకేసారి అధిక మొత్తంలో నిల్వ చేసుకోవద్దని సూచించారు. సహకార సంఘాల ద్వారా ప్రతి రైతుకు సకాలంలో యూరియా అందేలా వ్యవసాయ శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. రైతులకు ఎరువుల సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు చేపడుతోందని కలెక్టర్ తెలిపారు.

ఈ పరిశీలనలో పీఏసీఎస్ సిబ్బంది పూర్ణచందర్, రైతులు తదితరులున్నారు.

## గిన్నిస్ రికార్డు సాధించిన ఆదివాసీ యువకుడికి ఘన సన్మానం...



**సి కె న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఆగస్టు 12,**గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో నమోదైన అతిపెద్ద కరాటే ప్రదర్శనలో భాగస్వామిగా నిలిచిన భద్రాచలానికి చెందిన ఆదివాసీ యువకుడు చర్ప రాంబాబును డిపో యూత్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

హైదరాబాద్‌లో ఏప్రిల్ 25న నిర్వహించిన అతిపెద్ద కరాటే ప్రదర్శనలో 1,212 మంది పాల్గొన్నారు. విజన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ, జె.ఆర్. ఇంటర్నేషనల్ తైక్వాండో అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో నమోదైంది. ఈ ప్రతిష్ఠాత్మక ప్రదర్శనలో చర్ప రాంబాబు పాల్గొని రికార్డు సాధనలో భాగస్వామిగా నిలిచారు.

ప్రస్తుతం రాంబాబు మైనారిటీ గురుకుల పాఠశాలలో పీఈటీగా విధులు నిర్వహిస్తూ, డిపో యూత్ సభ్యుడిగా కొనసాగుతున్నారు.

ఈ సందర్భంగా డిపో యూత్ సభ్యులు ఆయనను శాలువాతో సత్కరించి, మెమెంటో అందజేసి అభినందించారు.

ఆదివాసీ యువకుడిగా క్రీడా రంగంలో ప్రతిభను చాటుతూ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. రాంబాబు విజయం భద్రాచలం ప్రాంత యువతకు, ముఖ్యంగా ఆదివాసీ యువతకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. క్రమశిక్షణ, పట్టుదలతో కృషి చేస్తే యువత క్రీడలు సహా వివిధ రంగాల్లో అంతర్జాతీయ స్థాయిలో రాణించవచ్చన్నారు.

కార్యక్రమంలో బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా సంతోష్, టీయూడబ్ల్యూజే భద్రాచలం పట్టణ అధ్యక్షుడు విజ్జగిరి రాజా కిరణ్, డిపో యూత్ సభ్యులు పండా అమృతరావు (అంబు), తాళ్ల నాగరాజు, శీలం నాగరాజు, తాళ్ల శివ, కారం రవితేజ, డిపో సత్తి, ప్రసాద్ తదితరులు పాల్గొని రాంబాబుకు అభినందనలు తెలిపారు.

## ఎమ్మెల్యే గారిని మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్ టి ఓ అధికారి



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :** ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ని జిల్లా ఆర్ టి ఓ అధికారులు రాధిక గారు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.

## యూరియా యాప్ వద్దు రైతు సేవనే ముద్దు అంటూ రోడ్డుపై రైతుల ఆందోళన

- యాప్ వద్దే వద్దు నిదానాలతో రైతాంగం
- రైతుల గోస పట్టించుకోని అధికారులు
- మాజీ సర్పంచ్ కొండి మల్లేశం ఆవేదన,



**ఆగస్ట్ 12 (సీ కే న్యూస్) చేగుంట :** యూరియా కోసం రోడ్డెక్కిన రైతన్నలు, చేగుంట మండలం పోలంపల్లి గ్రామస్తులు చేగుంట - మెదక్ రహదారిపై బుధవారం రైతులు గంటపాటు రాస్తారోకో నిర్వహించారు, విషయం తెలుసుకున్న చేగుంట ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని రైతులతో మాట్లాడి త్వరలోనే సమస్య పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు, ఈ సందర్భంగా రైతు మాజీ సర్పంచ్ కొండి మల్లేశం మాట్లాడుతూ తమకు నెల రోజుల నుండి యూరియా దొరకడం లేదని, యాప్ లో బుక్ చేసుకుందామంటే అది ప్రారంభం కాగానే ఐదు నిమిషాల లోపే స్టాక్స్ చూపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు, ఇప్పటికైనా అధికారులు స్పందించే యాప్ ని రద్దుచేసి సాధారణంగా యూరియా అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు వార్డ్ మెంబర్ ప్రవీణ్ ,కిషన్, నర్సింలు, స్వామి, శ్రీను, రవి, సురేష్, స్వామి, రాజు, శ్రీను, శంకర్, ప్రదీప్, ఎలాగౌడ్, రమేష్, శేఖర్, బాలయ్య, గ్రామ వార్డు నెంబర్ కళమ్మ, మహిళలుసౌందర్య, అన్నపూర్ణ దుర్గమ్మ, నాగలక్ష్మి రైతులు పాల్గొన్నారు ,

## అపోలో ఫార్మసీలో ఉద్యోగాల జాతర...

- 100కుపైగా ఖాళీలు..
- 14న కొత్తగూడెంలో ఉద్యోగ మేళా..
- 19--30 ఏళ్ల నిరుద్యోగ యువతీ యువకులకు అవకాశం...
- రూ.12,500 నుంచి రూ.25 వేల వరకు వేతనం...



**సి కె న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఆగస్టు 12,**నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో అపోలో ఫార్మసీలో ఉద్యోగాల భర్తీకి ఈ నెల 14న ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి కొండపల్లి శ్రీరామ్ తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన అపోలో ఫార్మసీలో 100కుపైగా ఖాళీలను భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు.

చుంచుపల్లి మండలం కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్ సమీపంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఈ నెల 14న ఉదయం 10 గంటలకు ఉద్యోగ మేళా ప్రారంభమవుతుందని తెలిపారు. 19 నుంచి 30 ఏళ్ల మధ్య వయసున్న నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

పలు పోస్టులకు అవకాశం: ట్రైనీ ఫార్మసిస్ట్, రిటైల్ ట్రైనీ అసోసియేట్, ఫార్మసిస్ట్, ఫార్మసీ అసిస్టెంట్, ప్రొడక్ట్ అడ్వైజర్ తదితర పోస్టులను భర్తీ చేయనున్నట్లు తెలిపారు. డీ.ఫార్మసీ, బీ.ఫార్మసీ, ఎం.ఫార్మసీతో పాటు పదో తరగతి, ఇంటర్, డిగ్రీ విద్యార్హతలు కలిగిన అభ్యర్థులు ఆయా పోస్టులకు అర్హులని పేర్కొన్నారు. తెలంగాణ ఫార్మసీ కౌన్సిల్ ధ్రువపత్రం ఉన్న వారికి ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు.

ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.12,500 నుంచి రూ.25,000 వరకు వేతనం లభిస్తుందని వెల్లడించారు. అభ్యర్థులు తమ బయోడేటా, విద్యార్హతల ధ్రువపత్రాలు, ఆధార్‌కార్డు ప్రతులను వెంట తీసుకురావాలని సూచించారు. అర్హత కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు ఈ ఉద్యోగ మేళాను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి అధికారి కొండపల్లి శ్రీరామ్ కోరారు.

## ఆశా కార్యకర్తపై దాడి.. కఠిన చర్యలు...

- బాధితురాలికి అండగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ...



**సి కె న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఆగస్టు 12,**దుమ్ముగూడెం మండలం కోయినవారిపురం లో ఆశా కార్యకర్తపై జరిగిన దాడి ఘటనపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు స్పందించారు. బాధిత ఆశా కార్యకర్తతో పాటు ఆశా యూనియన్ నాయకులు బుధవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. తుకారామ్ రాథోడ్‌ను పాల్వంచ నవభారత్‌లోని సమీకృత జిల్లా అధికారుల సముదాయ భవనంలోని కార్యాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించారు.

ఈ నెల 07న కోయినవారిపురం గ్రామంలో ఓ కుటుంబంలో జరిగిన ఘటనకు సంబంధించి అక్కడికి వెళ్లిన ఆశా కార్యకర్తపై కొందరు వ్యక్తులు దాడి చేసి దురుసుగా ప్రవర్తించినట్లు వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ ఘటనలో ఆమె గాయపడటంతో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. విధి నిర్వహణలో భాగంగా ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశా కార్యకర్తలపై దాడులు జరగడం ఆందోళనకరమని యూనియన్ నాయకులు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా డా. తుకారామ్ రాథోడ్ బాధిత ఆశా కార్యకర్తను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పూర్తిగా కోలుకునే వరకు విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. ఆశా కార్యకర్తల భద్రతకు వైద్య ఆరోగ్య శాఖ అత్యంత ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు. ఘటనపై సంబంధిత అధికారులతో మాట్లాడి చట్టపరమైన చర్యలు తీసుకునేలా చూస్తామని, అవసరమైతే బాధ్యులపై ఎఫ్ఐఆర్ నమోదు చేయించేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆశా కార్యకర్తలు మాతా, శిశు ఆరోగ్యం, గర్భిణుల సేవలు, టీకాలు, కుటుంబ సంక్షేమం, వ్యాధి నిరోధక కార్యక్రమాలు తదితర కీలక సేవలను అందిస్తున్నారని డీఎంహెచ్‌వో పేర్కొన్నారు. విధి నిర్వహణలో ఏవైనా ఇబ్బందులు లేదా భద్రతాపరమైన సమస్యలు ఎదురైతే వెంటనే సంబంధిత వైద్యాధికారులకు సమాచారం అందించాలని సూచించారు.

ఆశా కార్యకర్తల విధులకు ఆటంకం కలిగించడం, వారిపై దాడులకు పాల్పడటం వంటి ఘటనలను తీవ్రంగా పరిగణిస్తామని, సంబంధిత శాఖల సమన్వయంతో అవసరమైన చర్యలు తీసుకుంటామని డా. తుకారామ్ రాథోడ్ స్పష్టం చేశారు. బాధితురాలికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆశా యూనియన్ నాయకులు కోరుతూ డీఎంహెచ్‌వోకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎస్.ఐ.ఆర్. ప్రక్రియలో తదుపరి దశకు సన్నద్ధం కావాలి..



- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్
- ఆగస్టు 17న ముసాయిదా ఓటరు జాబితా.. అక్టోబర్ 19న తుది జాబితా
- నోటీసులు అందుకున్న ఓటర్లు నిర్దేశిత ధృవపత్రాలను సమర్పించాలి
- ఎస్ఐఆర్‌పై కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ మీడియా సమావేశం ఏర్పాటు

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :**స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా ఖమ్మం జిల్లాలో తొలి దశను విజయవంతంగా పూర్తి చేశామని, ఎస్ఐఆర్ ప్రక్రియలో సహకరించిన ప్రజలు, బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు), అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, మీడియా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఎస్.ఐ.ఆర్. తదుపరి దశకు సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు.

కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎస్ఐఆర్ ప్రక్రియపై మీడియాతో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎన్యూమరేషన్ ఫారాల సేకరణ, డిజిటలైజేషన్, అనామలీస్, ఫారాలు తిరిగి సమర్పించని ఓటర్ల వివరాలు, తదుపరి చేపట్టాల్సిన ప్రక్రియ, క్లెయిమ్స్, అభ్యంతరాలు, అవసరమైన ధృవపత్రాల సమర్పణ, తదితర అంశాలను కలెక్టర్ వివరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఎస్ఐఆర్ షెడ్యూల్‌ను రెండు పర్యాయాలు పొడిగించిందని తెలిపారు. ప్రస్తుతం తొలి దశ ప్రక్రియ పూర్తయిందని, తదుపరి దశకు జిల్లా యంత్రాంగం సన్నద్ధంగా ఉందని చెప్పారు. ఆగస్టు 17న ముసాయిదా ఓటరు జాబితాను ప్రచురించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 16 వరకు క్లెయిమ్స్, అభ్యంతరాలను స్వీకరిస్తామని, ఆగస్టు 17 నుంచి అక్టోబర్ 15 వరకు వాటిని పరిష్కరిస్తామని చెప్పారు. అక్టోబర్ 19న తుది ఓటరు జాబితాను ప్రచురించనున్నట్లు వెల్లడించారు.

### 10 లక్షల 85 వేల 927 ఎన్యూమరేషన్ ఫారాలు డిజిటలైజేషన్

ఖమ్మం జిల్లాలో మొత్తం 10,85,927 ఎన్యూమరేషన్ ఫారాలు (87.31 శాతం) మేర డిజిటలైజేషన్ పూర్తయిందని తెలిపారు. సేకరించిన ఫారాల్లో 43,131 మంది మ్యాపింగ్ చేయబడలేదని, వీరికి నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేస్తామని చెప్పారు. నోటీసులు అందుకున్న వారు ఎన్నికల సంఘం సూచించిన 11 రకాల ధృవపత్రాల్లో నిబంధనలకు అనుగుణంగా తగిన ధృవపత్రాన్ని సమర్పించాలని కలెక్టర్ సూచించారు. అవసరమైన ధృవపత్రాలు అందుబాటులో లేని వారు దరఖాస్తు చేసుకోవాలని, వారికి అవసరమైన ధృవ పత్రాలను వీలైనంత త్వరగా అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

### ఎస్.ఐ.ఆర్. డేటాలో 1,32,736 అనామలీస్ గుర్తింపు

జిల్లాలో 1,32,736 అనామలీస్ గుర్తించినట్లు కలెక్టర్ తెలిపారు. ఇది మొత్తం ఫారాల్లో 10.67 శాతం అని చెప్పారు. పేర్ల స్పెల్లింగ్‌లో తేడాలు, తల్లిదండ్రులు--పిల్లల మధ్య వయస్సు వ్యత్యాసం 15 సంవత్సరాల కంటే తక్కువగా ఉండటం తదితర కారణాలతో అనామలీస్ గుర్తించినట్లు తెలిపారు. వీటిని కేవలం డేటాలోని లోపాలుగా పరిగణించకుండా, క్షేత్ర స్థాయిలో విచారణ నిర్వహించి వాస్తవాలను నిర్ధారించిన అనంతరం అవసరమైన సవరణలు చేపడతామని

తెలిపారు.

### 1,57,854 మంది ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించలేదు

జిల్లాలో 1,57,854 మంది ఓటర్లు ఎన్యూమరేషన్ ఫారాలను తిరిగి సమర్పించలేదని కలెక్టర్ తెలిపారు. వీరిపై క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించామని చెప్పారు. క్షేత్రస్థాయి విచారణలో 33,380 మంది మరణించిన ఓటర్లు, 11,004 మంది డబుల్ ఓటర్లు, సుమారు 1,01,000 మంది శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు తరలివెళ్లిన ఓటర్లు ఉన్నట్లు గుర్తించామని తెలిపారు.

మరో సుమారు 11 వేల మంది వివిధ కారణాల వల్ల ఎన్యూమరేషన్ ఫారాలను సమర్పించలేకపోయారని చెప్పారు. క్షేత్ర స్థాయిలో సేకరించిన వివరాలను నిబంధనల ప్రకారం పరిశీలించి, ముసాయిదా ఓటరు జాబితా రూపకల్పన లో తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వెల్లడించారు.

### ఫారం సమర్పించని అర్హులైన ఓటర్లకు మరో అవకాశం

ఎన్యూమరేషన్ ఫారం సమర్పించని అర్హులైన ఓటర్లకు ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 16 వరకు మరో అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఇతర ప్రాంతంలో తనకు ఓటు హక్కు లేదని ప్రకటిస్తూ అవసరమైన డిక్లరేషన్‌తో పాటు సంబంధిత వివరాలు, ధృవపత్రాలను సమర్పించవచ్చని చెప్పారు. అర్హత కలిగిన ప్రతి ఓటరు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

అదేవిధంగా కొత్తగా ఓటరుగా నమోదు కావాలనుకునే అర్హులైన పౌరులు ఫారం-6 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. పుట్టిన తేదీకి అనుగుణంగా ఎన్నికల సంఘం సూచించిన ధృవపత్రాలను సమర్పించాల్సి ఉంటుందని చెప్పారు.

### నోటీసులు అందుకున్న వారు ఆధారాలను సమర్పించాలి

ఎన్యూమరేషన్ ఫారంలో ఓటరు గత ఎస్ఐఆర్ ఓటరు జాబితా వివరాలు అందుబాటులో లేకపోవడం లేదా డేటాబేస్‌లో ఉన్న వివరాలతో సరిపోలక పోవడం వంటి సందర్భాల్లో సంబంధిత ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఇ-ఆర్ఓ) నోటీసులు జారీ చేస్తారని కలెక్టర్ తెలిపారు.

నోటీసులు అందుకున్న ఓటర్లు తమ పుట్టిన తేదీ, పుట్టిన ప్రదేశాన్ని నిర్ధారించే ఆధారాలను ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం సమర్పించాల్సి ఉంటుందని చెప్పారు. ఈఆర్ఓ సంబంధిత ఆధారాలను పరిశీలించి, నిబంధనల ప్రకారం నిర్ణయం తీసుకుంటారని తెలిపారు.

### జనన తేదీ ఆధారంగా ధృవపత్రాల సమర్పణ

భారతదేశంలో 1987జులై 1కు ముందు జన్మించిన వారు తమ స్వీయ గుర్తింపు లేదా జనన పత్రాలు నిర్ధారించే ధృవ పత్రాల్లో ఏదైనా ఒకదాన్ని సమర్పించాల్సి ఉంటుందని, లి1987 జూలై 1 నుంచి 2004 డిసెంబర్ 2 మధ్య జన్మించిన వారు తమ పత్రాలతో పాటు తల్లిదండ్రులలో ఎవరిదైనా ఒకరి ధృవ పత్రాన్ని సమర్పించాల్సి ఉంటుందని, 2004 డిసెంబర్ 2 తర్వాత జన్మించిన వారు తమ పత్రాలతో పాటు తల్లిదండ్రులిద్దరి పత్రాలు సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. ఎన్నికల సంఘం సూచించిన 11 రకాల ధృవ పత్రాలలో నిబంధనలకు అనుగుణంగా ఏదైనా ఒకదాన్ని సమర్పించవచ్చని కలెక్టర్ తెలిపారు.

### క్లెయిమ్స్, అభ్యంతరాలపై విచారణ అనంతరం నిర్ణయం

ఎన్యూమరేషన్ వివరాలపై వచ్చే క్లెయిమ్స్, అభ్యంతరాలను ఈఆర్ఓలు నోటీసులు జారీ చేసి, సంబంధిత ఆధారాలను పరిశీలించిన అనంతరం నిబంధనల ప్రకారం పరిష్కరిస్తారని కలెక్టర్ తెలిపారు.

ఈఆర్ఓలు తీసుకున్న నిర్ణయంపై నిబంధనల ప్రకారం అక్టోబర్ 15 వరకు అప్పీల్ చేసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. ప్రజలు తమకు అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఓటరు జాబితాలో తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఎస్ఐఆర్‌పై ప్రజలకు అవగాహన కల్పించడంలో మీడియా సహకరించాలి

ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజల్లో ఎలాంటి అపోహలు లేకుండా వాస్తవ సమాచారాన్ని విస్తృతంగా చేరవేయడంలో మీడియా కీలక పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ కోరారు.

అర్హత కలిగిన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా, మరణించిన, శాశ్వతంగా తరలివెళ్లిన, డబుల్ నమోదైన ఓటర్ల వివరాలను నిబంధనల ప్రకారం పరిశీలించేలా ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా, ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహిస్తున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు.

అనంతరం పాత్రికేయులు ఎస్ఐఆర్ ప్రక్రియ, ఎన్యూమరేషన్ ఫారాల సేకరణ, డిజిటలైజేషన్, అనామలీస్, ఓటర్ల వివరాల పరిశీలన, ధృవపత్రాల సమర్పణ, క్లెయిమ్స్, అభ్యంతరాలు, తదితర అంశాలపై అడిగిన పలు ప్రశ్నలకు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సమాధానాలు ఇచ్చారు.


ఈ మీడియా సమావేశంలో కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ పర్యవేక్షకులు రాజు, డిటి అన్సారీ, సంబంధిత అధికారులు, మీడియా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## సిద్దాపూర్ డంపింగ్ యార్డ్‌పై ఎస్సీ కమిషన్ కొరడా!

- నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి,అందె బాబన్న వినతిపై కేంద్ర ఎస్సీ కమిషన్ చర్యలు,
- కలెక్టర్ జీహెచ్ఎంసీ కమిషనర్, కాలుష్య నియంత్రణ మండలికి నోటీసులు,
- 15 రోజుల్లోగా చర్యల వివరాలు వాస్తవాలు సమర్పించాలని ఆదేశం,

**షాద్ నగర్ నియోజకవర్గ సీకే న్యూస్ ప్రతినిధి,ఆగస్టు 12:** సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ బీజేపీ చేపట్టిన పోరాటానికి కీలక ముందడుగు పడింది. సిద్దాపూర్ డంపింగ్ యార్డ్‌ను నిలిపివేసి స్థానిక ప్రజల హక్కులు ఆరోగ్యం వ్యవసాయ భూములు జీవనోపాధి పర్యావరణాన్ని కాపాడాలని కోరుతూ బీజేపీ రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, షాద్‌నగర్ బీజేపీ ఇన్‌చార్జ్ అందె బాబన్న జూలై 29న న్యూఢిల్లీలో జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులను కలిసి వినతిపత్రం సమర్పించారు వారి ఫిర్యాదును స్వీకరించిన జాతీయ ఎస్సీ కమిషన్ ఈ అంశంపై విచారణకు నిర్ణయించింది ఈ మేరకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ జీహెచ్ఎంసీ కమిషనర్ తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి చీఫ్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్‌లకు అధికారిక నోటీసులు జారీ చేశారు





జూలై 30,2026న జారీ చేసిన నోటీసులో నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి సమర్పించిన ఫిర్యాదుపై ఇప్పటివరకు తీసుకున్న చర్యలు సంబంధిత వాస్తవాలు పూర్తి వివరాలను 15 రోజుల్లోగా కమిషన్‌కు సమర్పించాలని ఆదేశించింది.

### సమాధానం ఇవ్వకుంటే సమన్లు

నిర్దేశిత గడువులోగా సంబంధిత అధికారుల నుంచి సమాధానం అందకపోతే రాజ్యాంగంలోని ఆర్టికల్ 338 కింద తనకు ఉన్న అధికారాలను వినియోగించి సివిల్ కోర్టుకు ఉన్న అధికారాల మేరకు సంబంధిత అధికారులకు సమన్లు జారీ చేసి తదుపరి విచారణ చేపట్టే అవకాశం ఉందని ఎస్సీ కమిషన్ నోటీసులో స్పష్టం చేసినట్లు పేర్కొన్నారు.

### ప్రజా పోరాటానికి తొలి విజయం

ఎస్సీ కమిషన్ నుంచి జారీ అయిన నోటీసు లేఖను బుధవారం పోస్టు ద్వారా అందుకున్నట్లు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి తెలిపారు సిద్దాపూర్ పరిసర గ్రామాల ప్రజల న్యాయమైన ఆందోళనను జాతీయ స్థాయికి తీసుకెళ్లిన ఫలితంగానే కమిషన్ విచారణకు స్వీకరించిందని అన్నారు ఇది ప్రజా పోరాటానికి తొలి విజయమని పేర్కొన్నారు.

### డంపింగ్ యార్డ్ రద్దు చేసే వరకు పోరాటం

సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ వల్ల ప్రజల ఆరోగ్యం భూగర్భ జలాలు వ్యవసాయం పర్యావరణంపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి అన్నారు ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని డంపింగ్ యార్డ్ ప్రాజెక్టును పూర్తిగా రద్దు చేసే వరకు బీజేపీ ప్రజల తరఫున పోరాటాన్ని కొనసాగిస్తుందని స్పష్టం చేశారు

## పెన్షన్లు, రేషన్ కార్డులపై అధికారుల సమీక్ష

- పంచాయతీ కార్యదర్శులకు కీలక సూచనలు.
- మండల ప్రత్యేక అధికారి జగ్గు నాయక్...



**మల్దకల్ ఆగస్టు 12** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం మండల ప్రత్యేక అధికారి జగ్గు నాయక్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో కొత్త పెన్షన్లు, రేషన్ కార్డులు, పాఠశాల విద్యార్థుల దుస్తులు, సెస్, ఎస్ఐఆర్, ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్ఈజీఎస్) పనులతో పాటు ఇతర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సమీక్షించారు.

ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రజలకు సకాలంలో అందేలా అధికారులు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేయాలని మండల ప్రత్యేక అధికారి సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి, వ్యవసాయ అధికారి కే. రాజశేఖర్, ఎంపీఓ జాకీర్, ఎమ్మార్వో ఝాన్సీ రాణి, ఏఈ (ఆర్‌డబ్ల్యూఎస్) పరమేష్, ఏపీఎం బిస్మం నాయుడు, ఏపీవో సుజాత, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలి...

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- వెలుగుమట్ల లబ్ధిదారులకు సకాలంలో ఆర్థిక సహాయం.. వేగంగా సాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు
- నిర్దిష్ట గడువులోగా పనులు జరిగేలా అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలి
- వెలుగుమట్లలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం,**
ప్రభుత్వం పేద కుటుంబాలకు గౌరవప్రదమైన జీవనాన్ని అందించాలనే లక్ష్యంతో అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని తమ సొంతింటి కలను సాకారం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.
బుధవారం ఖమ్మం నగర పరిధిలోని వెలుగుమట్ల ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో సందర్శించి నిర్మాణ పనులను తనిఖీ చేశారు. ఇంటి నిర్మాణాలు చేపడుతున్న లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలు, నిర్మాణ దశల వివరాలను తెలుసుకున్నారు. నిర్మాణ పనుల్లో ఎదురవుతున్న ఇబ్బందులపై ఆరా తీసి, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.
అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి ఇండ్లు ఇండ్లు క్షేత్రస్థాయిలో తిరుగుతూ నిర్మాణ దశలో ఉన్న ఇళ్లను ఒక్కొక్కటిగా పునాదుల నిర్మాణం, గోడల నిర్మాణం, స్లాబ్ పనులు, పైకప్పు పనులు, తుదిదశ పనుల పురోగతిని పరిశీలించారు. ప్రతి ఇంటి నిర్మాణం నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా అధికారులు పర్యవేక్షించాలని, లబ్ధిదారులకు అవసరమైన సాంకేతిక సూచనలు అందిస్తూ నిర్మాణాలు వేగంగా పూర్తయ్యేలా సహకరించాలని హౌసింగ్ శాఖ అధికారులను ఆదేశించారు.
జిల్లా కలెక్టర్ తనిఖీ సందర్భంగా హౌజింగ్ పీడీ భూక్యా శ్రీనివాస్, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, ఖమ్మం అర్బన్ తహసీల్దారు జయచంద్ర, ఈఈ జగ్గారావు, హౌసింగ్ ఏఈలు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వరి రైతులను ఆదుకునేందుకు కేఎల్ఐ నీటిపై పరిశీలన




**సీకే న్యూస్ ప్రతినిధి, వనపర్తి జిల్లా** ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల్లో రైతులు నష్టపోకుండా ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకోవాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సూచించారు. ఇప్పటికే వరి సాగు చేసిన రైతులను ఆదుకునేందుకు అవసరమైన మేరకు నీటిని అందించడంతో పాటు, శ్రీశైలం నీటిని కేఎల్ఐ ద్వారా వినియోగించే అవకాశాలను పరిశీలించాలని కోరారు.
బుధవారం వనపర్తి జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధ్యక్షతన సాగునీటి సలహా మండలి సమావేశం నిర్వహించారు. సమావేశంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, నీటిపారుదల, వ్యవసాయ శాఖల అధికారులు పాల్గొన్నారు.
సమావేశంలో ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులు, ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు, రానున్న రోజుల్లో సాగు, తాగునీటి అవసరాలపై సమీక్షించారు. పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా నార్లాపూర్, ఏదుల, వట్టెం రిజర్వాయర్లను నింపేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే మేఘారెడ్డి కోరారు. అలాగే కొత్తకోట మండలంలోని శంకర సముద్రం రిజర్వాయర్‌కు నీటిని అందించాలని సూచించారు.
నీటి లభ్యతను దృష్టిలో పెట్టుకుని రైతులు వరికి బదులుగా ఆరుతడి పంటలను సాగు చేసేలా అవగాహన కల్పించాలని మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. మినుము, వేరుశనగ, ఆయిల్‌పామ్ వంటి పంటలను ప్రోత్సహించాలని సూచించారు.
ప్రాజెక్టులకు వస్తున్న నీరు, విడుదల చేస్తున్న నీరు, నిల్వల వివరాలను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయాలని మంత్రి వాకిటి శ్రీహరి సూచించారు. జూరాల, నెట్టెంపాడు నుంచి ఆన్--ఆఫ్ విధానంలో నీటిని విడుదల చేయాలని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కోరారు.
ఇప్పటికే వరి సాగు చేసిన రైతులకు అందుబాటులో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించేలా చర్యలు తీసుకోవాలని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ సూచించారు.
భవిష్యత్ నీటి లభ్యతను దృష్టిలో పెట్టుకుని రైతులు పంటలను ఎంపిక చేసుకునేలా ముందుగానే అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వ్యవసాయ అధికారులను ఆదేశించారు. తక్కువ నీటితో సాగు చేసే ఆరుతడి పంటలను ప్రోత్సహించాలని సూచించారు.

## చేగుంటలో జప్తి శివనూర్ వ్యక్తి మృతదేహం




**ఆగస్టు 12 (సీ కే న్యూస్) చేగుంట** చేగుంట గ్రామ శివారులోని ఎన్ హెచ్ 44 హైవేవద్ద కానుగ చెట్టు కింద గల ఒక మగ మృతదేహాన్ని జప్తి శివునూరు గ్రామానికి చెందిన మ్యాకల సురేష్, అని గుర్తించారు, వ (38) సం,తండ్రి నర్సింలు కులం దొమ్మర, వృత్తి కూలిపని అని గుర్తించినారు, అతడు గత కొన్ని రోజుల నుండి మద్యానికి బానిస కావడంతో 20 రోజుల క్రితం అతని కుటుంబ సభ్యులు అతని మందలించగా ఇంట్లో నుండి వెళ్లి పోయారు అని అన్నారు అతను మధ్యానికి బానిసై అనారోగ్యం క్షినించి ఉండవచ్చని మృతిని చెల్లెలు మేకల శోభ తెలిపారు, వారి ఫిర్యాదు మేరకు చేగుంట కేసు ఎస్సై 2, భిక్య నాయక్, దర్యాప్తు ప్రారంభించారు,

# మినీ టీ-వర్క్స్ కేంద్రం ఏర్పాటుకు సమగ్ర కార్యాచరణ రూపొందించాలి...

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో తయారీ, ఆవిష్కరణలపై ఆసక్తి పెంపొందించాలి
- మధిర పరిసరాల్లో 20 ప్రభుత్వ పాఠశాలలను గుర్తించి విద్యార్థులకు శిక్షణ అందించాలి
- విద్యార్థులకు ఫీల్డ్ విజిట్లు, ప్రాక్టికల్ శిక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి
- మినీ టీ-వర్క్స్ కేంద్రం ఏర్పాటుపై అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం,** మధిరలో మినీ టీ-వర్క్స్ కేంద్ర ఏర్పాటుకు అవసరమైన అన్ని అంశాలను పరిశీలించి, సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు.
కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో బుధవారం అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పారస్ కుమార్, టీ-వర్క్స్ సీఈఓ తనికెళ్ల జోగిందర్ లతో కలిసి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మధిరలో మినీ టీ-వర్క్స్ కేంద్రం ఏర్పాటుపై అధికారులతో సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ టీ-హబ్ స్టార్టప్‌లకు ఇంక్యుబేటర్‌గా పనిచేస్తూ ఉత్పత్తి రూపకల్పన, ఆర్థిక సహాయం, మార్కెటింగ్ వంటి అంశాల్లో సహకారం అందిస్తుందని, అదే విధంగా టీ-వర్క్స్ ఒక ఆలోచనను వాస్తవ ఉత్పత్తిగా మార్చేందుకు అవసరమైన తయారీ, సాంకేతిక సహకారం అందించే సంస్థగా పనిచేస్తుందని అన్నారు.
విద్యార్థుల్లో తయారీ రంగంపై ఆసక్తిని పెంపొందించే కార్యక్రమాలను పక్కా ప్రణాళికతో అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు కేవలం తరగతి గదుల్లో శిక్షణ ఇవ్వకుండా, తయారీ యూనిట్లు, వర్క్‌షాప్‌లను సందర్శించేలా ఫీల్డ్ విజిట్లు ఏర్పాటు చేయాలని అన్నారు. అవసరమైన పోర్టబుల్ టూల్స్, యంత్రాలను పాఠశాలలకు తీసుకెళ్లి వాటి వినియోగం, పనితీరును విద్యార్థులకు ప్రత్యక్షంగా వివరించాలని సూచించారు.
మినీ టీ-వర్క్స్ కేంద్రం ఏర్పాటుకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ను నోడల్ అధికారిగా వ్యవహరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మధిరలో టీ-వర్క్స్ కోసం గుర్తించిన స్థలానికి సమీపంలోని 20 ప్రభుత్వ పాఠశాలలను జిల్లా విద్యాశాఖ అధికారి వెంటనే గుర్తించాలని సూచించారు.
8, 9వ తరగతి విద్యార్థులకు టీ-వర్క్స్ ఆధ్వర్యంలో శిక్షణ అందించేలా కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ తెలిపారు. రెసిడెన్షియల్ హాస్టళ్లలో విద్యార్థుల సాధారణ వసతి, విద్యా కార్యక్రమాలకు ఎలాంటి అంతరాయం కలగకుండా ఇలాంటి శిక్షణ కార్యక్రమాలను నిర్వహించే అవకాశాలను పరిశీలించాలని సూచించారు. హాస్టళ్లలో కూడా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించి నివేదిక సమర్పించాలని ఆదేశించారు.
ఐటీఐ, డిప్లొమా, ఇంజినీరింగ్ విద్యార్థులు తమ విద్యాభ్యాసంలో భాగంగా స్వయంగా ప్రాజెక్టులను రూపొందించేలా ప్రోత్సహించాలని కలెక్టర్ అన్నారు. ఇప్పటికే తయారైన ప్రాజెక్టులను కొనుగోలు చేసి సమర్పించే విధానానికి బదులుగా, విద్యార్థులు స్వయంగా ఆలోచించి ప్రాజెక్టులను రూపొందించేలా ప్రాక్టికల్ శిక్షణ అందించాల్సిన అవసరం ఉందని తెలిపారు.
విద్యార్థులకు ప్రాజెక్టు తయారీపై అవగాహన కల్పించేందుకు టీ-వర్క్స్ ఆధ్వర్యంలో అవసరమైన వర్క్‌షాప్‌లను నిర్వహించాలని సూచించారు. ఆలోచనను గుర్తించడం నుంచి ప్రాజెక్టు రూపకల్పన, తయారీ, పరీక్ష వరకు విద్యార్థులు స్వయంగా పాల్గొనేలా శిక్షణ అందించాలని కలెక్టర్ ఆదేశించారు.
మినీ టీ-వర్క్స్ కేంద్రం ఏర్పాటుకు అవసరమైన స్థలం, పాఠశాలల ఎంపిక, విద్యార్థుల భాగస్వామ్యం, సీఎస్ఆర్, పరిశ్రమల సహకారం, తదితర అంశాలపై సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. కేంద్రం ఏర్పాటు అనంతరం కూడా కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగేందుకు ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని అన్నారు.
టీ-వర్క్స్ సీఈఓ తనికెళ్ల జోగిందర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా టీ-వర్క్స్ కార్యకలాపాలు, లక్ష్యాలు, స్టార్టప్‌లు, విద్యార్థులకు అందిస్తున్న శిక్షణ, తదితర అంశాలను వివరించారు. దేశవ్యాప్తంగా వివిధ స్టార్టప్‌లు టీ-వర్క్స్ సేవలను వినియోగించుకుంటున్నాయని తెలిపారు. ఇటీవల స్కైరూట్ సంస్థ చేపట్టిన రాకెట్ ప్రయోగంలో ఉపగ్రహానికి సంబంధించిన కొన్ని భాగాల తయారీలో టీ-వర్క్స్ సహకారం అందించిందని వివరించారు.
టీ-వర్క్స్ తరహా సంస్థలను ఇతర ప్రాంతాల్లోనూ ఏర్పాటు చేసేందుకు సహకరిస్తున్నామని, నాగాలాండ్, కేరళ, తదితర ప్రాంతాల్లో ఇలాంటి కార్యక్రమాలకు సహకారం అందించినట్లు తెలిపారు. మేక్ ఇన్ ఇండియా, మేక్ ఫర్ వరల్డ్ అనే లక్ష్యంతో టీ-వర్క్స్ పనిచేస్తోందని చెప్పారు.
విద్యార్థుల్లో సృజనాత్మకత, తయారీ నైపుణ్యాలను పెంపొందించేందుకు డ్రీమ్, స్టార్ట్, రైజ్ ఇన్నోవేషన్ నెట్‌వర్క్ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు టీ-వర్క్స్ సీఈఓ తెలిపారు. ఇందులో భాగంగా మైండ్‌సెట్ ఆఫ్ మేకర్ కార్యక్రమాలను నిర్వహిస్తూ పాఠశాల విద్యార్థులతో నిరంతరం పరస్పర చర్చలు చేపట్టి, వారిలో తయారీ రంగంపై ఆసక్తిని పెంపొందిస్తున్నా మని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని తొలుత మంథనిలో ప్రారంభించినట్లు వివరించారు.
మధిరలో మినీ టీ-వర్క్స్ కేంద్రం ఏర్పాటుకు సుమారు 1,500 నుంచి 2,000 చదరపు అడుగుల స్థలం అవసరమని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను కార్యక్రమంలో భాగస్వామ్యం చేసేందుకు జిల్లా విద్యాశాఖ సహకారం, కేంద్రానికి సమీపంలోని కనీసం 20 ప్రభుత్వ పాఠశాలలకు చేరువయ్యే అవకాశం అవసరమని చెప్పారు. జిల్లా యంత్రాంగం సహకారంతో పాటు సీఎస్ఆర్ సంస్థలు, పరిశ్రమల భాగస్వామ్యంతో కేంద్రాన్ని నిరంతరాయంగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని వివరించారు.
ఈ సమావేశంలో టీ-వర్క్స్ మేనేజర్ డి.రాకేష్, టీ-వర్క్స్ ప్రతినిధులు జె. రేవంత్ నాయక్, జి. వంశీ, జిల్లా విద్యాశాఖ అధికారి సదానందం, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి రవి బాబు, జిల్లా ఉపాధి కల్పన అధికారిణి మాధవి, జిల్లా యువజన అధికారి సునీల్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి/డీడీ సోషల్ వెల్ఫేర్ జి. జ్యోతి, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ ఎం. ఫిరంగి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ముజాహిద్, సంబంధిత శాఖల అధికారులు, ఏటీసీ ప్రిన్సిపాల్ ఖమ్మం, ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, ప్రభుత్వ మహిళా కళాశాల ప్రిన్సిపాల్, మధిర మున్సిపల్ కమీషనర్, ఈడీఎం, తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కోసం రైతన్న కన్నీటి పర్యంతం.. అటెండర్ కాళ్లపై పడి వేడుకోలు

### స్మార్ట్‌ఫోన్ లేక కొత్త విధానంతో ఇబ్బందులు.. తోటి రైతుల ఆవేదన



**సి.కె. న్యూస్, మెదక్ జిల్లా, కొల్చారం:** యూరియా కోసం వచ్చిన ఓ రైతు కన్నీటి పర్యంతమైన ఘటన రంగంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద చోటుచేసుకుంది. చిలిపిచేడు మండలం చిట్కుల గ్రామానికి చెందిన రైతు యూరియా కొనుగోలు కోసం సొసైటీకి వచ్చారు. అయితే యూరియా పొందేందుకు మొబైల్ ఫోన్ ద్వారా చేయాల్సిన ప్రక్రియపై అవగాహన లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.
ఈ సందర్భంగా భావోద్వేగానికి గురైన రైతు.. తనకు ఇద్దరు ఆడపిల్లలు మాత్రమే ఉన్నారని, తనకు ఎవరూ తోడులేరని, తన వద్ద సాధారణ ఫోన్ మాత్రమే ఉందని కన్నీటితో వాపోయారు. యూరియా సంచులు తీసుకోవాలంటే కొత్త విధానాలు తెలియడం లేదని, ఎవరైనా సహాయం చేయాలని వేడుకున్నారు.

**అటెండర్ కాళ్లపై పడి వేడుకోలు**
యూరియా కోసం తీవ్రంగా ఇబ్బందులు పడిన రైతు.. సహకార సంఘం అటెండర్ బిక్షపతి కాళ్లపై పడి రూ.900కు రెండు యూరియా బస్తాలు ఇప్పించాలని వేడుకోవడం అక్కడున్న రైతులను కలచివేసింది. రైతు పరిస్థితిని చూసిన తోటి రైతులు భావోద్వేగానికి గురయ్యారు.

**స్మార్ట్‌ఫోన్ లేని రైతుల పరిస్థితి ఏంటి?**
డిజిటల్ విధానాలు అమల్లోకి వచ్చిన నేపథ్యంలో స్మార్ట్‌ఫోన్ లేని, సాంకేతిక పరిజ్ఞానం అంతగా తెలియని రైతులు యూరియా పొందేందుకు ఇబ్బందులు పడుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సొసైటీల వద్ద ప్రత్యేక సహాయ కేంద్రాలు ఏర్పాటు చేసి, రైతులకు అవసరమైన ప్రక్రియను సిబ్బంది దగ్గరుండి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.
రైతులకు డిజిటల్ విధానాలపై అవగాహన కల్పించడంతో పాటు, యూరియా పంపిణీ ప్రక్రియను మరింత సరళీకృతం చేయాలని రైతులు అధికారులను కోరుతున్నారు. పంట కాలంలో ఎరువుల కోసం రైతులు ఇలాంటి ఇబ్బందులు పడకుండా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ కు నివాళు లర్పించిన కలెక్టర్, ఎమ్మెల్యే లు



**సికె న్యూస్ ప్రతినిధి** : విద్యుత్ తీగలు తగిలి ప్రమాదవశాత్తూ మృతి చెందిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ బానోతు నవీన్ నాయక్ మృతదేహానికి పలువురు ఉన్నత అధికారులు, నాయకులు నివాళులర్పించారు.సింగరేణి మండల పరిధిలోని వెంకిటియ తండాలో బుధవారం నవీన్ అంత్యక్రియలు జరిగాయి. ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర్ ఎస్ తోపాటు అటవీశాఖ ఉన్నత అధికారులు, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, భద్రాద్రి కొత్తగూడెం డిఎఫ్ఓ సిద్దార్థ విక్రమ్ సింగ్ పలువురు ప్రజాప్రతినిధులు నవీన్ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.
అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ నవీన్ కుటుంబాన్ని ప్రభుత్వం తరుపునా అండహా ఉంటామని తెలిపారు. నవీన్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని కలెక్టర్ తో పాటు అధికారులు ప్రజాప్రతినిధులు హామీ ఇచ్చారు. మృతుడు నవీన్ కు భార్య కుమార్తె కుమారుడు ఉన్నారు.

## పీఆర్సీ, 6 డీఏలు, పెండింగ్ బిల్లుల కోసం ఉపాధ్యాయ సంఘాల ఆందోళన

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని: పీఆర్సీ, 6 డీఏలు, పెండింగ్ బిల్లులు, హెల్త్ కార్డుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ సంఘాలు ఆందోళనకు సిద్ధమవుతున్నాయి. ఈ మేరకు ఉపాధ్యాయులను చైతన్యవంతం చేసేందుకు చింతకాని మండలంలోని వివిధ పాఠశాలలను సందర్శిస్తూ సంఘం నాయకులు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా యూఎస్‌బీసీ రాష్ట్ర కార్యదర్శి విజయ్ మాట్లాడుతూ.. అధికారంలోకి రాకముందు ఒక మాట, అధికారంలోకి వచ్చిన తర్వాత మరో మాట చెబుతూ ప్రభుత్వం కాలయాపన చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ధరల పెరుగుదలకు అనుగుణంగా పీఆర్సీ, డీఏలు మంజూరు చేయకపోవడంతో ప్రతి ఉద్యోగి నెలకు రూ.20 వేల నుంచి రూ.30 వేల వరకు నష్టపోతున్నారని తెలిపారు. పెన్షనర్లు అనారోగ్య సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. హెల్త్ కార్డుల కోసం మూడు నెలలుగా ఉద్యోగుల జీతాల నుంచి నగదు కోత విధిస్తున్నప్పటికీ, వాటిని అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఉద్యోగులు, పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం యూఎస్‌బీసీ ఆధ్వర్యంలో పాఠశాల, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని, చివరిగా చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని కూడా చేపడతామని నాయకులు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఉద్యోగులు, పెన్షనర్ల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జి. వెంకటేశ్వరరావు, హనుమంతరావు, మండల నాయకులు రాంబాబు, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా జాతీయ గ్రంథపాలకుల దినోత్సవం...



**గద్వాల్ ఆగస్టు 12 :** జోగులాంబ గద్వాల్ జిల్లా: వీరాపురం లో ఉన్న సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సీయల్ స్కూల్ లో పాఠశాల గ్రంథపాలకుడు ప్రేమ్ కుమార్ ఆధ్వర్యలో పద్మశ్రీ ఎస్. ఆర్ రంగనాథన్ వారి 134 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్భహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా స్కూల్ ప్రిన్సిపాల్ కె. రాజు పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ రాజు మాట్లాడుతూ రంగనాథన్వారి వలన దేశం లో లైబ్రరీ లకు ఒక ప్రత్యేక స్థానం తెచ్చాడని అలాగే ఒక లైబ్రరియన్ విద్యార్థులకు ఒక గైడ్ గా, ఉపాధ్యాయునిగా మరియు స్నేహితుడిగా ఉండాలని తెలియ జేసారు. ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్ జ్యోతి లక్ష్మి, కళ్యాణి, శశిధర్,ప్రేమ్ కుమార్ మరియు ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ సమితి పిలుపులో భాగంగా "బద్లావ్ జరూరి హై-మార్పు కావాలి".

**సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 12.** వలిగొండ మండల సమితి ఆధ్వర్యంలో ఆగస్టు 12 13 తేదీలలో నిర్వహిస్తున్న జన చైతన్య యాత్రను సిపిఐ జిల్లా కార్యదర్శి దుప్పెల్లి గ్రామంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పాలనను నిరసిస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ వలిగొండ మండల వ్యాప్తంగా ఆగస్టు 12,13 తేదీలలో ప్రచార జాతలో గ్రామ గ్రామాన తిరుగుతూ బిజెపి అనుసరిస్తున్న కార్మిక కర్షక ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లో తీసుకెళ్తూ వారిని చైతన్య పరుస్తూ బీజేపీని గద్దె దించడమే లక్ష్యంగా భారతదేశ వ్యాప్తంగా సిపిఐ జాతీయ సమితి ఆధ్వర్యంలో ప్రచార జాతాలు నిర్వహిస్తున్నారనీ తెలిపారు. పెరుగుతున్న పెట్రోల్ డీజిల్ , నిత్యవసర సరుకుల ధరల వల్ల సామాన్య ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ పెట్టుబడిదారుల చేతుల్లో దేశాన్ని తాకట్టు పెట్టారని ఆయన ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను మానుకోకుంటే భవిష్యత్తులో ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామనీ హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సలిగంజి వీరస్వామి, సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎలగందుల అంజయ్య, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎండి నయీమ్,మండల కార్యవర్గ సభ్యులు పోలేపాక యాదయ్య, పులిపల్పుల మల్లేశం,నరిగే యాదయ్య, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి సుద్దాల సాయికుమార్,దుపెల్లి గ్రామ సర్పంచ్ జావిద్ పాష, గ్రామశాఖ కార్యదర్శి కట్ల యాదగిరి, సలిగంజి కృష్ణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# బీటీ రోడ్డు కోసం ఆర్ అండ్ బి కార్పొరేషన్ చైర్మన్ ను కలిసిన దుపెల్లి సర్పంచ్.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 12.**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలో ఉన్న దుప్పెల్లి గ్రామ సర్పంచి ఈరోజు ఆర్ అండ్ బి కార్పొరేషన్ చైర్మన్ ను మర్యాదపూర్వకంగా కలసిగోపురాజుపల్లి ఎక్స్ రోడ్డు నుండి దుపెల్లికి రోడ్డు కావాలని బీటీ రోడ్డు వలన రెండు గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యం ఉంటుందని చైర్మన్ ను కలవడం జరిగిందని మీడియా ద్వారా గ్రామ సర్పంచి వివరించినారు.

చైర్మన్ సానుకూలంగా స్పందించినారని అప్పటి ఎవ గాలయ్య గారికి వెంటనే ఫోన్ చేసి చైర్మన్ గారు రోడ్డు సంబంధించిన ఎస్టిమేషన్ ఏర్పాటు చేసి ఇవ్వాలని చెప్పడం జరిగిందని చైర్మన్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు రోడ్డు విషయమై స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను కలసి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని ఎమ్మెల్యే గారు సానుకూలంగా స్పందించినారని దుపెల్లి గ్రామ సర్పంచ్ జావీద్ మీడియా ద్వారా తెలియజేయడం జరిగింది ఈ రోడ్డు విషయం పైన పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు సీతక్కను కలవడం జరిగిందని మర్యాదపూర్వకంగా కలసి సన్మానించడం జరిగిందని సీతక్క రోడ్డు విషయంలో సానుకూలంగా స్పందించినారని 8.6.2026 రోజున ఎమ్మెల్సీ కోదండరాం సారుని కూడా తీసుకొని సెక్రెటరీ కి పోవడం జరిగిందని ఇప్పటివరకు రోడ్డు విషయంలో 15 సార్ల వరకు తిరగడం జరిగిందని రోడ్డు సాంక్షన్ చేయించి జీవో రిలీజ్ చేయించాడం జరిగిందని మీడియా ద్వారా చేసినారు

# చదువుల కోసం 10 కి.మీ. నడక.. బస్సు కోసం విద్యార్థుల ఎదురుచూపు!



**అలంపూర్ సి కే న్యూస్ ఆగస్టు 12:** అలంపూర్ మండలంలోని పలు గ్రామాలకు బస్సు సౌకర్యం లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా భైరంపల్లి గ్రామానికి చెందిన విద్యార్థులు ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం సుమారు 10 కిలోమీటర్లు కాలినడకన మండల కేంద్రానికి వచ్చి చదువుకోవాల్సిన పరిస్థితి నెలకొంది.

బస్సు సౌకర్యం లేక నడవలేక కొంతమంది విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. వృద్ధులు, మహిళలు కూడా వైద్యం తదితర అవసరాల కోసం మండల కేంద్రానికి వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్థులు తెలిపారు.

విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, ఆర్టీసీ అధికారులు వెంటనే స్పందించి భైరంపల్లితో పాటు బస్సు సౌకర్యం లేని గ్రామాలకు బస్సు సర్వీసులు ఏర్పాటు చేయాలని విద్యార్థులు, గ్రామస్థులు కోరుతున్నారు.

# అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి జనసేన కార్యకర్తల అండ



- "మానవత్వం చాటుకున్న జనసేన కార్యకర్తలు."
- "తెలంగాణ ప్రజలే జన సేనను ఆహ్వానిస్తుంటే" నాయకుల నిర్ణయం ఎవరికి కావాలి.!"
- "జనం అంటేనే మనం జనసేన సిద్ధాంతం."

**"వాజేడు సీకే న్యూస్ ప్రతినిధి రహీం."** ములుగు జిల్లా వాజేడు మండలంలోని చెన్నంరాజు నివాస గృహం షార్ట్‌సర్క్యూట్ కారణంగా ప్రమాదవశాత్తు పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటనలో ఇంట్లోని గృహోపకరణాలు, వంట సామాగ్రి తదితర వస్తువులు కాలిపోయి బాధిత కుటుంబం తీవ్ర ఇబ్బందులకు గురైంది.

ఈ విషయం జనసేన కార్యకర్తల ద్వారా తెలుసుకున్న వెంకటాపురం ప్రాంతానికి చెందిన జనసేన కార్యకర్తలు వెంటనే స్పందించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కష్టకాలంలో బాధిత కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో తమ వంతు సహాయాన్ని అందించారు.

ఈ సందర్భంగా సాయి మెస్ రంజిత్ గ్యాస్ స్టవ్ అందజేశారు. డాక్టర్ పిల్లల జయసింహ, లొడిగె.రాము, జనసేన టిఫిన్ సెంటర్ వెంకట్రావు, బేతంచర్ల వంశీ,సీలింగ్ ఫ్యాన్లను అందించగా, జర్నలిస్ట్ భార్గవ్ బీరువాను ఉప్పాల వంశీ, కొండూరి సురేష్, కొంత నగదు బాధిత కుటుంబానికి అందించారు. ఇంటిలోని ముఖ్యమైన సామాగ్రి అగ్నికి ఆహుతి కావడంతో ఇబ్బందులు పడుతున్న కుటుంబానికి ఈ సహాయం కొంతమేర ఉపశమనాన్ని కలిగించింది.

అనంతరం జనసేన కార్యకర్తలు సంబంధిత మండల అధికారులను సంప్రదించి అగ్ని ప్రమాదానికి సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరఫున అందే సహాయంతో పాటు, వివిధ సంక్షేమ పథకాల ద్వారా లభించే ప్రయోజనాలు అందేలా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

ప్రభుత్వం ప్రకటించిన నిబంధనలు, పథకాల ప్రకారం బాధిత కుటుంబానికి అర్హత ఉన్న సహాయం అందేలా తమ వంతు కృషి చేస్తామని జనసేన కార్యకర్తలు హామీ ఇచ్చారు. బాధిత కుటుంబం తిరిగి సాధారణ జీవితం కొనసాగించేలా అవసరమైన సహకారం అందించేందుకు జనసేన కార్యకర్తలు ముందుంటారని తెలిపారు.

అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన కుటుంబానికి తక్షణమే స్పందించి నిత్యావసర సామాగ్రిని అందించడం పట్ల స్థానికులు జనసేన కార్యకర్తలను అభినందించారు. కష్టాల్లో ఉన్న ప్రజలకు అండగా నిలవడం, ఆపదలో ఉన్న కుటుంబాలకు మానవతా దృక్పథంతో సహాయం చేయడం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు.

# పీఏసీఎస్ డైరెక్టర్లుగా పెంజర్ల బిడ్డలు

- మామిడి ప్రవీణ్‌రెడ్డి,పాముల శ్రీనివాస్‌కు ఘన సన్మానం,
- రైతుల సంక్షేమం,సహకార సంఘం అభివృద్ధికి కృషి చేయాలి,
- సర్పంచుల సంఘం కొత్తూరు మండల అధ్యక్షులు పెంజర్ల ఎర్రోళ్ల జగన్,




**షాద్ నగర్ నియోజకవర్గ సీ కే న్యూస్ ప్రతినిధి,ఆగస్టు 12:** మేకగూడ సహకార సంఘం (పీఏసీఎస్)కు పెంజర్ల గ్రామం నుంచి డైరెక్టర్లుగా మామిడి ప్రవీణ్‌రెడ్డి, పాముల శ్రీనివాస్ ఎన్నిక కావడం పట్ల గ్రామంలో నూతనంగా ఎన్నికైన డైరెక్టర్లను పెంజర్ల గ్రామ సర్పంచ్ కొత్తూరు మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు ఎర్రోళ్ల జగన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఎర్రోళ్ల జగన్ మాట్లాడుతూ పీఏసీఎస్ డైరెక్టర్లుగా ఎన్నికైన మామిడి ప్రవీణ్‌రెడ్డి,పాముల శ్రీనివాస్ గ్రామానికి మంచి పేరు తీసుకురావడంతో పాటు రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు సహకార సంఘాల ద్వారా రైతులకు అందే సేవలు మరింత మెరుగుపడేలా నూతన డైరెక్టర్లు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు రైతుల ప్రయోజనాలే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగాలని అన్నారు.

**పెంజర్లకు దక్కిన ప్రాతినిధ్యం**

మేకగూడ పీఏసీఎస్‌లో పెంజర్ల గ్రామానికి చెందిన ఇద్దరు ప్రతినిధులు డైరెక్టర్లుగా ఎన్నిక కావడం గ్రామ ప్రజలకు గర్వకారణమని గ్రామ కమిటీ అధ్యక్షులు దేశాల రమేష్ అన్నారు రైతులు సహకార సంఘం సభ్యుల అవసరాలను పీఏసీఎస్ దృష్టికి తీసుకెళ్లి వారికి అందాల్సిన సహకారం అందేలా కృషి చేయాలని కోరారు నూతన డైరెక్టర్ల ఎన్నికతో గ్రామంలో సహకార రంగంపై మరింత నమ్మకం పెరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు దేశాల రమేష్,గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు షేక్ నిజాముద్దీన్,ఎం. శాంతకుమార్,షేక్ సలీముద్దీన్, ఆకనపల్లి సహదేవ్ తదితరులు పాల్గొన్నారు,

# అర్హులైన ప్రతి ఒక్కరూ పింఛన్లకు దరఖాస్తులు చేసుకోండి,

**తాసిల్దార్ బాల లక్ష్మి**



**ఆగస్ట్ 12 (సీ కే న్యూస్) చేగుంట:** తెలంగాణ రాష్ట్రంలో 'చేయూత' పథకం కింద కొత్త పింఛన్ల మంజూరుకు ఈ నెల 15 నుంచి మండలం లోని ఎంపీడీఓ కార్యాలయంలో దరఖాస్తులు స్వీకరిస్తున్నామని చేగుంట తాసిల్దార్ బల్ లక్ష్మి తెలిపారు. మండలంలో ఉన్న ఒంటరి మహిళలు, వితంతువులు, గీత, చేనేత కార్మికులు, వికలాంగులు, దయాలసిస్ బాధితులు, థాలసేమియా, సికిల్ సెల్, హిమోఫీలియా బాధితులకు పింఛన్లు మంజూరు చేస్తామన్నారు. గ్రామాలలో లో ఏటా 1.50 లక్షలు, పట్టణాల్లో 2 లక్షల లోపు ఆదాయం ఉన్నవారు అర్హులని, 3 ఎకరాల మెట్ట,5 ఎకరాల మాగాణి లోపు ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ నేల 31 వరకు చివరి తేదీ అని, దరఖాస్తుదారులు తమ దరఖాస్తులను స్థానిక ఎంపీడీవో కార్యాలయం సమర్పించాలని తెలిపారు. అనంతరం సెప్టెంబర్ ఒకటి తేదీ నుండి దరఖాస్తులను పరిశీలించి, అర్హులను గుర్తించి సంబంధిత జిల్లా అధికారులకు సమర్పిస్తామని వారు తెలిపారు,

# సమావేశ ఆజీవిక యోజన పథకం అమలు, ఎంపీడీవో కార్యాలయం, పెన్షన్, వివరాలు రికార్డులు,కేజీవిబి పాఠశాల ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్




**సికె న్యూస్ గంగారం (పతినిధి:దుర్గం మురళి**

సమావేశక ఆజీవిక యోజనా పథకం అమలు ఢ విత్తనాల పంపిణీ:

సమావేశక ఆజీవిక యోజనా పథకం అమలు తీరును పరిశీలించిన కలెక్టర్ రైతులు ఆర్థికంగా బలోపేతం కావాలనే లక్ష్యంతో 10 రకాల కూరగాయల విత్తనాల (సీడ్స్) కిట్లను (752) మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని నాణ్యమైన పంటలు పండించాలని సూచించారు. సీడ్స్ వేసిన విధానం స్వయంగా పరిశీలించి వారి యొక్క ఆర్థిక సామాజిక స్థితిగతులను స్వయంగా పరిశీలించి వారితో మాట్లాడారుస్థానిక రైతుల సామాజిక, ఆర్థిక పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఐ=ణూ (డిఆర్డిఏ) ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లో వేగవంతంగా జరుగుతున్న 'ఫార్మ్ పాంట్' (రైతు కుంటల) పనులను తనిఖీ చేసి, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు

**పింఛన్ల పరిశీలన:**


మండల పరిధిలో అర్హులైన వివిధ పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు అందుతున్న పింఛన్ల పంపిణీ, తదితర అంశాలను తీరును పరిశీలించి, ఏ ఒక్క అర్హుడికి సంక్షేమ పథకాలు దూరం కాకూడదని స్పష్టం చేశారు.

**కేజీబీవీ (ఖ+దీఎ) పాఠశాల తనిఖీ:**

కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని (కేజీబీవీ) అకస్మాత్తుగా తనిఖీ చేసిన కలెక్టర్, విద్యార్థినులకు అందుతున్న విద్యాబోధన, భోజన వసతి, మరియు పారిశుధ్య పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. విద్యార్థినుల భద్రత, ఆరోగ్యం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించవద్దని పాఠశాల సిబ్బందిని ఆదేశించారు,

ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట డి ఆర్ డి ఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, ప్రత్యేక అధికారి వెంకటరమణ, ఉద్యానవన శాఖ అధికారి జి.మరియాన్న ఎమ్మార్వో బాలకృష్ణ, ఎంపీడీవో వైష్ణవి, ఆస్పిరేషనల్ బ్లాక్ అధికారి శ్రీనాథ్, సంబంధిత అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు

# భక్తులతో మారుమోగిన శ్రీ తిమ్మప్ప స్వామి క్షేత్రం...



**మల్దకల్ (ఆగస్టు 12):** జోగులాంబ గద్వాల జిల్లా ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అమావాస్య సందర్భంగా బుధవారం భక్తులు పోటెత్తారు. ఉదయం దేవాలయంలో పంచామృత అభిషేకం, అర్చనలు నిర్వహించారు. దేవాలయ వ్యవస్థాపక వంశీయుడు శ్రీ కృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాద రావు, ఈవో సత్యచంద్రారెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు అందుబాటులో ఉండి దేవాలయ సిబ్బంది సేవలు అందించారు. ఈ సందర్భంగా భక్తులకు మధ్యాహ్నం కాకతీయ టెక్నో స్కూల్ గద్వాల, రాత్రి శివ శివాని టెక్నోస్కూల్ శాంతినగర్ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. సప్త భజన ఐదవ రోజు సందర్భంగా పలు గ్రామాల భజన మండలి సభ్యులు హరినామ సంకీర్తనలు మరియు భక్త రామదాసు హరికథ గానం భాగవతర్ శ్రీ హెచ్ ఎం సుధాకర్ గారు ఆలపించారు. ఆలయ ప్రాంగణమంతా స్వామివారి నామంతో మారుమ్రోగింది

# మద్దెలబండలో ఘనంగా జీపీడీపీ గ్రామసభ...

**మల్దకల్ ఆగస్టు 12:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని మద్దెలబండ గ్రామపంచాయతీ కార్యాలయంలో జీపీడీపీ (గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక) గ్రామసభను బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ తిమ్మప్ప, గ్రామపంచాయతీ సెక్రటరీ లక్ష్మణ్ నాయక్ హాజరయ్యారు. గ్రామ సమగ్ర అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా ఈ సభ సాగింది. గ్రామంలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై ప్రజలతో కలిసి చర్చించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, వార్డు సభ్యులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



CK NEWS చంద్రకాంత్
తెలుగు దినపత్రిక
గురువారం | తెలంగాణ
13 ఆగస్టు 2026
cknews@gmail.com
CINEMA NEWS
Follow: @cknews

# నిరుపేద బద్దారం ఎంకమ్మకు న్యాయం చేయాలని అధ్యక్షులు అనుముల తుకారాం డిమాండ్

**ఆగస్టు (12) సి కె న్యూస్ అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి.**

నారాయణఖేడ్: నియోజకవర్గంలోని హనుమంతరావుపేట్ గ్రామానికి చెందిన నిరుపేద మహిళ బద్దారం ఎంకమ్మ రేషన్ కార్డు తొలగించడంతో ఆమె కుటుంబం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం బీఎస్పీ నారాయణఖేడ్ అధ్యక్షులు అనుముల తుకారం దృష్టికి తీసుకెళ్లారు.

ఈ సమస్యపై ఎంఆర్ఓ కార్యాలయానికి వెళ్లి అధికారులను కలిసి, నిరుపేద కుటుంబానికి చెందిన ఎంకమ్మ రేషన్ కార్డును ఎందుకు తొలగించారో పరిశీలించి, వెంటనే సమస్యను పరిష్కరించాలని అనుముల తుకారం డిమాండ్ చేశారు.

దీనిపై స్పందించిన ఎంఆర్ఓ మూడు రోజులలో రేషన్ కార్డు సమస్యను సరిచేస్తామని హామీ ఇచ్చారు.

అర్హులైన నిరుపేదలకు రేషన్ కార్డు తొలగించడం అన్యాయమని, పేదల హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులపై ఉందని అనుముల తుకారం అన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సిద్ధా మణికం తదితరులు పాల్గొన్నారు



# అర్హులైన ప్రతి ఒక్కరూ పింఛన్లకు దరఖాస్తులు చేసుకోండి,బితహసీల్దార్ బి. బాల కిషన్

**ఆగస్ట్ 12 సికె న్యూస్ గంగారం (పతినిధి: దుర్గం మురళి**



తెలంగాణ రాష్ట్రంలో 'చేయూత' పథకం కింద కొత్త పింఛన్ల మంజూరుకు ఈ నెల 15 నుంచి మండలం లోని ఎంపీడీఓ కార్యాలయంలో దరఖాస్తులు స్వీకరిస్తున్నామని గంగారం తహసీల్దార్ బి బాలకిషన్ తెలిపారు. మండలంలొ ఉన్న ఒంటరి మహిళలు, వితంతువులు, గీత, చేనేత కార్మికులు, వికలాంగులు, దయాలసిస్ బాధితులు, థాలసేమియా, సికిల్ సెల్, హిమోఫీలియా బాధితులకు పింఛన్లు మంజూరు చేస్తామన్నారు. గ్రామాలలో లొ ఏటా 1.50 లక్షలు, పట్టణాల్లో 2 లక్షల లోపు ఆదాయం ఉన్నవారు అర్హులని, 3 ఎకరాల మెట్ట,5 ఎకరాల మాగాణి లోపు ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ నేల 31 వరకు చివరి తేదీ అని, దరఖాస్తుదారులు తమ దరఖాస్తులను స్థానిక ఎంపీడీవో కార్యాలయం సమర్పించాలని తెలిపారు. అనంతరం సెప్టెంబర్ ఒకటి తేదీ నుండి దరఖాస్తులను పరిశీలించి, అర్హులను గుర్తించి సంబంధిత జిల్లా అధికారులకు సమర్పిస్తామని వారు తెలిపారు,ద

# సైన్స్ పితామహుడికి ఘనంగా నివాళి.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 12.**

పాల్గొన్న గ్రామ సర్పంచ్.

వలిగొండ మండల శాఖ గ్రంథాలయంలో భారతదేశంలో లైబ్రరీ సైన్స్ (గ్రంథాలయ శాస్త్ర) పితామహుడు డాక్టర్ ఎస్.ఆర్. రంగనాథన్ (శియాలి రామామృత రంగనాథన్). గారికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి గ్రంథాలయ ప్రెసిడెంట్ ఆదిముల సోమేశ్ గారి ఆధ్వర్యంలో అక్కడికి విచ్చేసిన వలిగొండ స్థానిక సర్పంచ్ కుంభం వెంకట పాపి రెడ్డి గారు, వలిగొండ మండలం విద్యాధికారి సుంకోజు భాస్కర్ సార్ గారు, మండల ప్రజా ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ ఆలకుంట్ల శ్రీనివాస్ గారు అలాగే, మండల పార్టీ అధ్యక్షుడు బత్తిని సహదేవ్ గారు, టౌన్ పార్టీ అధ్యక్షుడు పోలేపాక జానకి రాములు, స్థానిక వార్డు నెంబర్ కృష్ణ మౌనిక గారు, 8 వ వార్డు మెంబర్ మైసొల్ల మాధవి రామనర్స్, వలిగొండ మండల బీసీ సంఘం అధ్యక్షుడు సాయిని యాదగిరి గారు,పబ్బు సురేందర్, కాసుల వెంకటేశం, చిలుకూరి సత్తిరెడ్డి, ఆదిమూలం సోమయ్య, పిట్టల ఆంజనేయులు, నన్నయ్య మహాకవి పద్మ అవార్డు గ్రహీత పారుపల్లి నరసింహ ,అంగన్వాడి టీచర్ పంజాల పద్మ, పశు వైద్య అధికారి సిద్ధగోని రేఖ, మన్నెం ప్రకాష్ రెడ్డి, ఎమ్మే ప్రసాద్, నాగేల్లి పాండు, ప్రైమరీ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు అలాగే తదితరులు పాల్గొన్నారు

# బిజెపి వలిగొండ మండల శాఖ ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ...

**పాల్గొన్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏల చంద్రశేఖర్.**







**సీ కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 12.** భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల శాఖ అధ్యక్షుడు శ్రీ బోళ్ల సుదర్శన్ ఆధ్వర్యంలో భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ పిలుపుమేరకు వలిగొండ మండల కేంద్రంలో విద్యార్థులతో కలిసి తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ తిరంగా ర్యాలీలో పాల్గొన్న జాతీయవాదులు, బిజెపి నాయకులు, వివిధ కుల సంఘాల పెద్దలు మాట్లాడుతూ ఈ తిరంగా ర్యాలీ దేశ ప్రజల యొక్క ఐక్యతను తెలియజేస్తుందని, అందుకు ఈ ర్యాలీలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులు నేటి బాలలే రేపటి పౌరులని వారందరూ జాతీయ భావాన్ని పెంపొందించుకోవాలని, దేశ ఔన్నత్యం కోసం ప్రతి ఒక్క భారతజాతి బిడ్డ పనిచేయాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ ఏలే చంద్రశేఖర్ , వలిగొండ సర్పంచ్ శ్రీ వెంకట పాపిరెడ్డి , బీసీ సంఘం నాయకులు సాయిని యాదగిరి , మాల మహానాడు జిల్లా అధ్యక్షులు యాదగిరి, బిజెపి సీనియర్ నాయకులు రాచకొండ కిష్టయ్య, కనతాల అశోక్ రెడ్డి, బందారపు రాములు,రాస వెంకట్, జిల్లా కార్యవర్గ సభ్యులు మైసొల్ల రామనర్స్, జిల్లా నాయకులు బచ్చు శ్రీనివాస్, మంద నరసింహముదిరాజ్ కందుల తానేష్ గౌడ్ , మైసొల్లా మచ్చగిరి మండల పదాధికారులు నాగరాజు, రంజిత్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి లో డే లింగస్వామి గౌడ్, మండల కార్యదర్శిలు వెంకటేశం, మహేష్, శ్రీనివాస్, మండల నాయకులు నరసింహ, రామచంద్రం,చిన్న మచ్చ గిరి, పెద్ద కిట్టు, వెంకటేశం, జంగయ్య, వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గంజాయి కేసులో పరారీలో ఉన్న ముగ్గురి అరెస్ట్.



**భద్రాచలం డీఎస్పీ ఎం. అరుణ్‌కుమార్**

**సి కె న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఆగస్టు 12:** గంజాయి కేసులో గత కొంతకాలంగా పరారీలో ఉన్న ముగ్గురు యువకులను భద్రాచలం పట్టణ పోలీసులు అరెస్ట్ చేశారు. భద్రాచలం డీఎస్పీ ఎం. అరుణ్‌కుమార్ ఆదేశాల మేరకు పట్టణ ఎస్ఐ వి. సతీష్ ఆధ్వర్యంలో పోలీసులు బుధవారం వారిని అదుపులోకి తీసుకున్నారు.

గతంలో భద్రాచలం పట్టణ పోలీస్‌స్టేషన్‌లో నమోదైన గంజాయి కేసులో నిందితులుగా ఉన్న ముగ్గురు యువకులు పరారీలో ఉన్నారు. వారిని అరెస్ట్ చేసి భద్రాచలం జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచారు. కోర్టు ఆదేశాల మేరకు పునరావాసం కోసం ముగ్గురినీ డీ–అడిక్షన్ కేంద్రానికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

గంజాయి సేవించినా.. విక్రయించినా కఠిన చర్యలు తప్పవని డీఎస్పీ ఎం. అరుణ్‌కుమార్ హెచ్చరించారు. గంజాయి అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగంపై పోలీసులు నిరంతరం నిఘా కొనసాగిస్తున్నారని తెలిపారు. గంజాయి అక్రమ కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి తమ భవిష్యత్తుపై దృష్టి సారించాలని సూచించారు. మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై ప్రత్యేక దృష్టి సారించి, వారు చెడు వ్యసనాలకు లోనుకాకుండా అప్రమత్తంగా ఉండాలని డీఎస్పీ సూచించారు.

# పేద మధ్యతరగతి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న రాష్ట్ర ప్రభుత్వం.

**డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మూడవత్ రవి నాయక్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్**



**నల్గొండ జిల్లా సీకే న్యూస్ జిల్లా ప్రతినిధి** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ సమావేశం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు జగన్ నాయక్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఖమ్మంపాటి శంకర్ మూడవత్ రవి నాయక్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పేద విద్యార్థులకు విద్య అందని ద్రాక్షలా మారుస్తుందని ఆరోపించారు ఇప్పటికీ రాష్ట్రంలో బకాయిలో ఉన్న 10,500 కోట్ల స్కాలర్షిప్లు ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకుండా విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తుందన్నారు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడం వల్ల పై చదువులకు పేద విద్యార్థులు వెళ్లాలంటే కళాశాల యజమాన్యం రియంబర్స్మెంట్ కడితేనే సర్టిఫికెట్లు ఇస్తామని ఇబ్బందులకు గురి చేస్తున్నారని ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోవట్లేదని ఆరోపించారు ప్రభుత్వం ప్రభుత్వ విద్య బలోపేతానికి రాబోయే అసెంబ్లీ బడ్జెట్లో అధిక నిధులు కేటాయించి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని కోరారు ప్రభుత్వ విద్య బలోపేతానికి ఎస్ఎఫ్ఐ కార్యకర్తలు సైనికుల పనిచేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి కుర్ర సైదా నాయక్ ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు వీరన్న సంపత్ లోహి ఝాన్సీ ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ సభ్యులు కార్తీక్ సమీర్ హనుమంతు వెంకటేష్ చరణ్ పాల్గొన్నారు

# తెలంగాణలో బీసీలను అణచివేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్**

**నల్గొండ జిల్లా సీకే న్యూస్ జిల్లా ప్రతినిధి** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను ప్రతి రంగంలో అణిచివేయడాన్ని విమర్శిస్తూ మిర్యాలగూడలో బీసీ యువజన సంఘం సమావేశంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ నాటి నుండి నేటి వరకు కూడా ప్రతి రంగంలో బీసీలను అవమానిస్తూ అణిచివేస్తున్నారు చదువుకునే విద్యార్థులకు స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకుండా బీసీ విద్యార్థులను చదువులకు దూరం చేస్తున్నారు అలాగే ఉద్యోగ రంగంలో కూడా బీసీల కు అవకాశాలు లేకుండా చేస్తున్నారు రాజకీయ రంగంలో బీసీల జనాభా కు తగిన విధంగా పదవులను కేటాయించలేక పోతున్నారు బీసీలకు చట్ట సభలలో జనాభా ప్రాతినిధ్య ప్రకారం రిజర్వేషన్లు కావాలని ఎంతోకాలంగా ఉద్యమిస్తున్నప్పటికీ కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎందుకు స్పందించడం లేదు అని ఆయన అన్నారు. ఎస్సీ ,ఎస్టీలకు. చట్టసభలలో ఉన్నటువంటి రిజర్వేషన్లు బీసీలకు ఎందుకు కేటాయించడం లేదు అని ఆయన హెచ్చరించారు బీసీ లు కేవలం ఓటు బ్యాంకు గానే వాడుకుంటూ ప్రభుత్వాలు గద్దెనిక్కుతున్నాయి తప్ప బీసీలను పట్టించుకున్న పాపాన పోవడం లేదు అని ఆయన అన్నారు జనాభాలో అత్యధికంగా ఉన్నటువంటి బీసీలు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే ఓట్లు ఉన్నప్పటికీ ఇంకా బీసీ లం బానిసలుగా బతకాలా అంటూ ఎంతోమంది విద్యార్థులు యువకులు మేధావులు ముందుకు వస్తున్న సందర్భం తెలంగాణలో బీసీల ప్రభుత్వం ఏర్పాటు దిశగా బీసీలందరూ ముందుకు సాగుతున్నారు అని ఆయన అన్నారు.. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్క నాగేశ్వరరావు ,బిసి యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి గంగాధర్, బీసీ యువజన సంఘం పట్టణ నాయకులు సతీష్, రాంబాబు, ఉపేందర్, రాజు, శంకర్ తదితరులు పాల్గొన్నారు



# శ్రీ హర్షిత ట్యాలెంట్ స్కూల్ లో-ఘనంగా ఆరెంజ్ డే దినోత్సవ వేడుకలు...



**మల్దకల్ ఆగస్టు 12 :** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ హర్షిత టాలెంట్ స్కూల్ లో డైరెక్టర్ కె. రాజశేఖర్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థిని, విద్యార్థులతో కలిసి ఘనంగా ఆరెంజ్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ హర్షిత టాలెంట్ స్కూల్ ప్రిన్సిపల్ శ్వేత రాణి మాట్లాడుతూ... సమాజంలో ఉండే ప్రతి ఒక్కరికి ఆరెంజ్ ( రంగు ) కలర్ అంటే చాలా ఇష్టమైనదని అన్నారు. ముఖ్యంగా తొందరగా గుర్తుకువచ్చే ఆరెంజ్ కలర్ రూపంలో మొదటగా గుర్తుకొచ్చేది క్యారెట్,బత్తాయి పండ్ల రూపంలో కనిపిస్తుందని అన్నారు. వీటిని వాడడం వల్ల కూడా మనిషికి ఆరోగ్యపరంగా ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఆరెంజ్ కలర్ రూపంలో ఉన్న ప్రతి వాటిని కూడా ఎంతోమంది ఇష్టంగా భావిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా మా స్కూల్లో ఆరెంజ్ డే దినోత్సవం జరుపుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. ఇలాంటి ఆరెంజ్ దినోత్సవ వేడుకలు భవిష్యత్తులో మా శ్రీ హర్షిత టాలెంట్ స్కూల్ తరఫున మరెన్నో విశిష్ట కార్యక్రమాలు చేపట్టి విద్యార్థులకు తెలియజేస్తామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థి,విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఎస్సీ సమస్యలపై ఎస్సీ ఎస్టీ చైర్మన్ కు వినతి పత్రం

**ఎస్సీలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని చైర్మన్ కు వినతిపత్రం ఇచ్చిన అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు దైద శీనివాస్**



**నల్గొండ జిల్లా సీకే న్యూస్ ప్రతినిధి** నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎస్సీ ఎస్టీ తెలంగాణ రాష్ట్రం చైర్మన్ బక్కి వెంకటయ్య ని కలిసి ఎస్సీ ఎస్టీలు ఎదుర్కొంటున్న భూ సమస్యల గురించి, ఎస్సీ ఎస్టీలకు సంబంధించిన భూములను కబ్జాల గురించి, ఎస్సీ ఎస్టీల పై జరుగుతున్న దాడులను జరగకుండా చూడాలని, ఎస్సీ ఎస్టీలకు ప్రభుత్వం అందించే పథకాలలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరడం జరిగింది, ఎస్సీ ఎస్టీల సబ్ ప్లాన్ నిధులను పెంచి ఎస్సీ ఎస్టీ నిరుద్యోగ యువతకు కార్పొరేషన్ రుణాలు ఎటువంటి షూరిటీ లేకుండా బ్యాంకుల ద్వారా అందించాలని కోరారు. ఎస్సీ ఎస్టీలకు విద్య వైద్యం సక్రమంగా అందేటట్లు చూడాలి, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం నిర్వీర్యం కాకుండా చర్యలు తీసుకోవాలి, ఎస్సీ ఎస్టీలకు సంబంధించిన కేసులను త్వరగా పరిశీలించి న్యాయం చేయాలి, ఎస్సీ ఎస్టీలకు ప్రభుత్వం అండగా ఉండాలని ఎస్సీ ఎస్టీ చైర్మన్ గారికి వినతి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మిర్యాలగూడ పట్టణ అధ్యక్షులు దైద శ్రీనివాస్, డి సి సి డిపార్ట్మెంట్ నల్గొండ జిల్లా వైస్ చైర్మన్ చెలిమెల వెంకటరత్నం, అంబేద్కర్ యువజన సంఘం మిర్యాలగూడ డివిజన్ కన్వీనర్ ఉబపల్లి శంకర్, కొత్తపల్లి సోమయ్య, దైద సంజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.